

### మరో పోరాటం అనివార్యం

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 02- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 10 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## కెసిఆర్ వెనక గోతులు
# తవ్వేది ఆ ఇద్దరే

- హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు
- కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉందని కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్- నీలగిరివార్త:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో

మిగతా 2వ పేజీలో..



## కవితపై యాక్షన్ షురూ

- సిబిఐ విచారణపై కెసిఆర్‌తో అగ్రనాయకుల మంతనాలు
- కవిత వ్యాఖ్యలపైనా చర్చ జరిగినట్లు సమాచారం
- బిఆర్ఎస్ సోషల్ మీడియా నుంచి కవిత పిఆర్‌వో తొలగింపు

**హైదరాబాద్- నీలగిరివార్త:**

ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు

మిగతా 2వ పేజీలో..

## సిబిఐ విచారణకు
# భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు
- గోదావరి జలాలపై బాబుతో కలిసి కుట్ర
- మీడియాతో రేవంత్‌పై మండిపాటు



**హైదరాబాద్- నీలగిరివార్త:**

కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్ (సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట.గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం

మిగతా 2వ పేజీలో..



### భారత్, రష్యాది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ-నీలగిరివార్త :**

ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నత స్థాయి భేటీలు తమ మధ్య ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్–

మిగతా 2వ పేజీలో..



## బతుకమ్మకు అంతర్జాతీయ గుర్తింపు

### పోస్టర్ విడుదల చేసిన మంత్రులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాలిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మిగతా 2వ పేజీలో..



### స్థానికత పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

2 లో..



### బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

- గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
- బిసి బిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ



2 లో..

### ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

- పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు
- మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు



### ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

- ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ
- నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు
- గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

2 లో..

## మరో అల్పపీడనం
# ఏర్పడే అవకాశం

- ఎగువన వర్షాలతో భారీగా వరదలు
- అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని

మిగతా 2వ పేజీలో..

## మహిళల అభివృద్ధిలో
# తెలంగాణ రోల్ మోడల్

- మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు
- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్- నీలగిరివార్త:**

మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపేందుకు ప్రజా ప్రభు త్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు– విడుదల చేశామని డిప్యూటీ– సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య

మిగతా 2వ పేజీలో..

## కాళేశ్వరం అవినీతి
# జరిగిందని తేలింది

- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఆమె వ్యాఖ్యలతో కాంగ్రెస్‌కు ఏం సంబంధం
- పిసిసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్య



**హైదరాబాద్ - నీలగిరివార్త:**

కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా

మిగతా 2వ పేజీలో..



### కాళేశ్వరం అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

- సిబిఐ విచారణకు బిజెపి ముందునుంచే డిమాండ్
- ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య

**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్ బాధ్యత వహించాలని బిజెపినేత కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బిజెపి వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బిజెపి సిబిఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం బిఆర్ఎస్ ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు. నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగికరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఒఆర్ఆర్ టోల్ –టెండర్లపై కాంగ్రెస్ సిట్ ను ప్రకటించిందని,

మిగతా 2వ పేజీలో..

# మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

**కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు .. ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం**



**మహబూబ్‌నగర్-నీలగిరివార్త:**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున అడ్డాకుల మండలం కాటావరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఐదుగురికి

మిగతా 2వ పేజీలో..



# మరో పోరాటం అనివార్యం - బాల్క సుమన్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో సోమవారం భారత్ రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమాన్ని ప్రారంబించారు. పట్టణంలోని పాత బస్టాండ్ కేంద్రంగా అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమం కోసం రెండు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలో సమస్యల మొదలు రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న సమస్యల పై బాల్క సుమన్ మొదటి ఫిర్యాదు నమోదు చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ కేసీఆర్ పాలన ప్రజ ప్రభుత్వం అని రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, ఆసరా పెన్షన్లు, కంటి వెలుగు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, 24 గంటల విద్యుతు, కెసిఆర్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ మించిన ఎమర్జెన్సీ రోజులు వచ్చాయి అని ప్రజలు అల్లాడుతున్న పట్టించుకున్న పాలకుడు ప్రజాప్రతినిధులు లేరని అన్నారు. బీ.ఆర్.ఎస హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు చెప్పుకోవడం అత్యంత హాస్యాస్పదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్, రాజా రమేష్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, అబ్బాస్, వేణుగోపాల్ రెడ్డి, బడికెల సంపత్, అశోక్, సాగర్, ముస్తఫా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎండీ ఎన్.బలరామ్‌ను కలిసిన డైరెక్టర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఈ అండ్ ఎం.గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీ.ఎండీ ఎన్.బలరామ్ లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఆదివాసి కోయ తెగకు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడం పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. కాగా సింగరేణి చరిత్రలో ఏనాడు లేని విధంగా ఉపరితల గని ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయి చిరునామా లేకుండా చెట్టుకు ఒక్కరు పుట్టకు ఒక్కరు అయినా నేపథ్యంలో డైరెక్టర్ హోదాలో ఎన్. బలరామ్ ప్రత్యేక చొరవతో ఆదివాసిలను వెతికి పట్టుకొని ఉపాధి అవకాశాలు కల్పించడం సింగరేణి చరిత్రలో విప్లవాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా సీ.ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ అండ్ ఎం శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతో పాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు. తన పై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## కాళేశ్వరం అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్ లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

- గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
- బిసి బిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## కేశవరావు అధ్యక్షతన ఎడ్యుకేషన్ పాలసీ

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు సోమవారం కమిటీని ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ కమిటీ.. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

# ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

- ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ
- నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు
- గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** భారతదేశంలో ఎన్నికల పక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ- నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

మొదటిపేజీ తరువాయి..

బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్ రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# కవితపై యాక్షన్ షురూ

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. కవిత చేసిన వ్యాఖ్యలపై.. చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు సిబిఐ విచారణకు ఆదేశాలతో ఉదయం నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ లోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి కూడా ఎర్రవల్లి చేరుకున్నట్లు సమాచారం. మరికొందరు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అయితే.. ఇప్పటి వరకు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా అన్నదానికి నేటితో తెరపడిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనే దానిపై సర్వాంత్ర ఆసక్తి నెలకొంది.

# సిబిఐ విచారణకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు-కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు.

## బతుకమ్మకు అంతర్జాతీయ గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు.

## తెలంగాణ రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి..

పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

- పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు
- మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు



**పాట్నా- నీలగిరివార్త:** ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..



తీవ్రగాయాలయ్యాయి. బస్సు హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను అఫ్రస్ ఉన్నిసా (70), హసన్ (35), ఎల్లమ్మ (45)గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# భారత్, రష్యాది బలమైన స్నేహం

మొదటిపేజీ తరువాయి..

రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు.

# కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది

మొదటిపేజీ తరువాయి..

ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం
02.09.2025




## ఘనంగా వినాయక నిమర్జన యాత్ర

### గంగమ్మ ఒడికి గణపయ్య వైభవంగా వినాయక నిమజ్జన యాత్ర

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 1:**

ఆలయంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన ఊరేగింపు యాత్ర సోమవారం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు శ్రీ భక్త మార్కండే ఆలయంలో గోస్కే రూపా శ్రీనివాస్ దంపతులు చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం మహా హారతి, హనుమాన్ చాలీసా,గీతా పారాయణ కార్యక్రమాలకు కొనసాగించారు. వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో మొదటి లడ్డును 25 వేల రూపాయలకు నారాయణి మెగా షాపింగ్ మాల్ చిప్ప అనంతం అండ్ బ్రదర్స్,రెండవ లడ్డును బోద జ్ఞానేశ్వర్ శ్రీరామ డ్రెస్సింగ్స్ నారాయణఖేడ్ వారు వేలంపాటలో గెలుచుకున్నారు. అనంతరం వారిని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి లడ్డూలు అందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులు, పద్మశాలి మహిళా విభాగం కోలాటం, దాండియా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పద్మశాలి యువజన సంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## గణపతి నవరాత్రుల ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 31**

ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందారు కార్యక్రమంలో పాల్గొన్న వారికి భోజన ప్రసాదం అందించబడింది ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు మాట్లాడుతూ ముందుగా అన్నదానానికి సహకరించిన విజేందర్ సందీప్ రమేష్ రాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు అన్నదానం అన్నది అత్యున్నత దానం ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత సహకారం పెంచుతాయి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత మహిళలు మరియు ఆదర్శ యూత్ సభ్యులు రాజు రవి రవికుమార్ రంజిత్ అనిల్ బాలరాజు సాయికుమార్ సందీప్ రమేష్ విజేందర్ సందీప్ అక్షయ్ రామ్ సింహాద్రి రాజు సాయి అందరూ చురుకుగా సహకరించడంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది






## కాళేశ్వరంతో ఆనాడు తెలంగాణ కళకల లాడింది

### బిఆర్ఎస్ విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో

### వేములవాడ లో గోదావరి నది జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతన్న ముఖంలో సంతోషం నింపిన కెసిఆర్ పై కాళేశ్వరం కమిషన్ విచారణ పేరిట తప్పుడు నోటీసులు పంపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని బిఆర్ఎస్ విద్యార్థి యువజన విభాగ%శీ% ఆధ్వర్యంలో వేములవాడలో తెలంగాణ తల్లికి కాళేశ్వరం నది జలాలతో జలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ తో వేల ఎకరాలకు సాగు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ది అని 60 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి తాగునీరు సాగునీరు లేక దుబాయ్ బొంబాయి వెళ్లిన రోజులు ఇప్పటికి మరచిపోలేము రైతుల సమస్యకు పూర్తి పరిష్కారం అని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగింది దాని ద్వారా ఎన్నో లక్షలు ఎకరాలు సాగులోకి వచ్చాయని ఈ ఘనత కెసిఆర్ ది అని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జి ఈర్లపల్లి రాజు మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మల్లేశం పోతు అనీల్ కొమిరే వెంకటసాయి మంతే సందీప్ ప్రేమ్ చారీ పర్వేజ్ అంజాద్ పాషా ఉమర్ ఎండీ వఖిల్ మెడిపెల్లి రాజు ఆదిత్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు మోడీ కానుకగా సైకిల్ పంపిణి

### - బండి సంజయ్ సూచన మేరకు ఘనంగా సైకిల్ పంపిణీ కార్యక్రమం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 01**

ఎల్కతుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సులభంగా పాఠశాలకు వెళ్లేందుకు చదువులో వెనుకబడకుండా ఉండేందుకు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని బండి సంజయ్ చేపట్టారు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని 20,000 మంది పదవతరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేయనున్న ప్రణాళికలో భాగంగా ఎల్కతుర్తి మండల విద్యార్థులు ఈరోజు లబ్ధి పొందారు చదువులో ఎవరూ ఆగిపోకూడదు. ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఎవరు కూడా చదువులో ఆగిపోకూడదు అనే ఉద్దేశ్యంతోనే ఈ సైకిళ్ల పంపిణీ చేపట్టాం అని పేద కుటుంబాల విద్యార్థులు ప్రయాణ సౌకర్యం పొందుతారు మంచి విద్య నేర్చుకుని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

సైకిల్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల ఎంపీడీవో విజయ్ కుమార్ ఎల్కతుర్తి మండల ఏమ్ఇఓ సత్యనారాయణ జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ దుర్గ భవాని పిఎం ఎస్ హెచ్ఆర్ఐ టిఎస్ఎమ్ఎస్ ప్రిన్సిపాల్ స్కూల్ ఛైర్మెన్ ఆమీనా పాల్గొన్నారు వీరితోపాటు హనుమకొండ జిల్లా కౌన్సిల్ కొడతాడు చిరంజీవి సీనియర్ నాయకులు జనగాని కిష్టయ్య పెరుగు మధు మధుకర్ రావు దేవేందర్ రెడ్డి అల్లి కుమార్ నాంపల్లి అశోక్ శ్యామల సురేష్





రెడ్డి ముప్పు రమేష్ కొడం రమేష్ ఉడత సూర్యనారాయణ బూర్గుల రామారావు విద్యాసాగర్ రమణాచారి సాంబ శివారెడ్డి పూలు కోటేశ్వర్ పోలు శివసేన వేల్పుల శ్రీనివాస్ ఠాకూర్ సామ్సంగ్ అంబిర్ శ్రీనివాస్ కామెడీ లచ్చిరెడ్డి ఎడ్ల చిలుకూరి రమేష్ మంత్రి తిరుపతి యాదవ్ కరట్లపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 31**

ఎల్కతుర్తి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు సుకినే సంతాజి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువతో సన్మానించారు సుకినే సంతాజి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా మాలాంటి యువకులను ప్రోత్సహిస్తూ కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉంటూ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషి చేశారు ఈరోజు ఆయన కష్టాన్ని గుర్తించి ఎల్కతుర్తి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్కి కృతజ్ఞతలు తెలియ జేశారు సుకినే సంతాజి భవిష్యత్తులో మరెన్నో పదవులు రావాలని కోరారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లెవేన రాజు యాదవ్ పాల్గొన్నారు



## వినాయక స్వామికి ప్రత్యేక పూజలు

### టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 31**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో నవ శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూరారం గ్రామంలో వినాయక మండపంలో ఆదివారం సాయంత్రం పూజలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలపై విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు పూజా అనంతరం గ్రామస్తులతో భక్తిశ్రద్ధలతో భజన ఆటపాటలతో ఎంతో వైభవంగా కోలాటాలతో పాల్గొనడం జరిగింది అలాగే నవశక్తి యూత్ అసోసియేషన్ యూత్ నాయకులు ఏకత్వంగా కలిసి హింగే భాస్కర్ కు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అసోసియేషన్ యూత్ నాయకులు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నందుకు భాస్కర్ చాలా అభినందించారు తద్వారా గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో సిద్దు రావు ఆనంద్ ప్రశాంత్ తిరుమల్ గణేష్ పవన్ కళ్యాణ్ దినేష్ రావు రాజు చారి విష్ణు అజయ్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య ,టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హన్మకొండ లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు తెగలు కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్యలి గారి అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీ రూల్ అఫ్ రిజర్వేషన్, బ్యాక్ లాగ్ వేకెన్సీస్ రోస్టర్ పట్టిక పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్భంగా బ్యాంకు సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎస్సీ%డ%ఎస్టీ కమిషన్ చైర్మన్ కి రవీందర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన అనంతరం బ్యాంక్ టర్నోవర్,బ్యాంకు అబివృద్ధి మరియు రిజర్వేషన్ నియమాకలపై ఖాళీల భర్తీపై మరియు పదోన్నతులపై వారికి వివరించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో శ్రీ జన్ను మహేందర్ ఎల్ డి ఎం హనుమకొండ సీఈవో వజీర్ సుల్తాన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలా దేవి,రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, శంకర్,ప్రవీణ్, ఎల్ఎండీ జిఎం లు ఉషా శ్రీ, పద్మావతి, డిజిఎం లు అశోక్, ఏజీఎం లు రాజు,మధు,స్రవంతి, కృష్ణమోహన్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సంతాజీని ఘనంగా శాలువాతో సన్మానించిన హింగే భాస్కర్

### ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి కీ ఎల్కతుర్తి భీమదేవరపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారిని సోమవారం రోజు కలిసి శాలువాతో సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా సుకినే సంతాజి మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని రైతుకు ప్రతి విషయంలో చేదోడుగా వాదోడుగా ఉండి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ వరికెల కిషన్ రావు హింగే రవీందర్ కొప్పు తిరుపతి మాధవరావు రమేష్ రాజు తదితరులు పాల్గొని సంతాజిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు



నీలగిరివార్త
సంపాదకీయం

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనాటి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమీషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**

**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**

**అమరావతి,సెప్టెంబర్1నీలగిరి వార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అభినందనలు తెలిపారు.

30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ-, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ- నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ- రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు- ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు- అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం

**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**

**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

**వాషింగ్టన్,సెప్టెంబర్1నీలగిరి వార్త:**

అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు-కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు- రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు- భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు-వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.

# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

**విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత**

**మరో 1500 మంది వరకు క్షతగాత్రులు**

**కాబూల్,సెప్టెంబర్1నీలగిరి వార్త:**

అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్ఘానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

**గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు**

**బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ**

**హైదరాబాద్,సెప్టెంబర్1నీలగిరి వార్త**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గణనాథుని పూజలు నిర్వహిస్తున్న కాలనీవాసులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

మనసురాబాద్ డివిజన్ శుభోదయం కాలనీలో నెలకొల్పిన గణేశునికి పూజలు నిర్వహిస్తున్న కాలనీవాసులు



## ఎట్టకేలకు విజయం..నీట్ పేరెంట్స్

### వైద్య విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

### సుప్రీం తీర్పుపై నీట్ పేరెంట్స్ అసోసియేషన్ హర్షం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మెడికల్ అడ్మిషన్లో స్థానికత అన్న అంశంపై ఎట్టకేలకు నీట్ పేరెంట్స్ అసోసియేషన్ విజయం సాధించారు. మెడికల్ అడ్మిషన్లో స్థానికత కోసం తీసుకు వచ్చిన జీఓ 33ని తప్పకుండా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ క్రమంలో సోమవారం సుప్రీంకోర్టు తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని తీర్పు ఇచ్చింది. ఈ విషయం లో నీట్ పేరెంట్స్ అసోసియేషన్ కాళోజి నారాయణ రావు యూనివర్సిటీ లో రిజిస్టార్ నాగార్జున రెడ్డి ని కలిసి స్వీట్స్ అందించి, యూనివర్సిటీ కాళోజి నారాయణ రావు విగ్రహానికి ముందు భానాశనంచ కాల్చారు..

ఈ సందర్భంగా నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చారీ మాట్లాడుతూ ఇదిమాకు చాలా సంతోషకారం గా ఉందని.సుప్రీం కోర్ట్ అద్భుతమైన తీర్పు అందించిందని అన్నారు. ఇదే అంశంపై తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ తీర్పు వెలువరించింది అని అన్నారు.

ఆయన మాట్లాడుతూఈ విజయం మన నీట్ పేరెంట్స్ అందరిదీ అని అన్నారు గత సంవత్సరం మెడికల్ విద్యార్థులకు అన్యాయం జరిగిందని. ఈ సంవత్సరం అలా జరగకుండా మంచి తీర్పు ఇచ్చారని అన్నారు. నీట్ పేరెంట్స్ ఒక ముప్పై మంది కలిసి భానాశనంచా కాల్చి స్వీట్స్ పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పొడిశెట్టి రమేష్ కుమార్, దొడ్డేపల్లి రఘుపతి,అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గణపతి అనుగ్రహం ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవముల సందర్భంగా సోమవారం రోజున 42 వడివిజన్ రంగసాయిపేటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో, శ్రీ మహంకాళి దేవాలయం ముందు, ఆదర్శ కాలనీలో, ఖమ్మం రోడ్డు శంభునిపేట ఆదేపు రఘు హోటల్ వద్ద, శ్రీ లక్ష్మీ గణపతి పరపతి సంఘం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వినాయక మండపాలలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దంపతులు పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## ఎం.పి. రమేష్ కు

## ఫ్యాక్టరీ సమస్యలపై వినతిపత్రం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

సహకార రంగంలో రాష్ట్రంలోని చక్కెర మిల్లు అన్నింటిలో అగ్రగాముగా పేరుందిన గోవాడ సుగర్స్ లో ప్రస్తుతం నెలకొన్న తీవ్ర సంక్షోభ పరిస్థితులపై అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు ఫ్యాక్టరీ కార్మిక నాయకుడు భాస్కరరావు తదితరులు సోమవారం వినతిపత్రం అందజేశారు వారు ఎంపీ తో మాట్లాడుతూ కార్మికులు కర్షకులకు బకాయిలు మరియు ఈ ఏడాది చెరకు గానుగాటపై ప్రభుత్వంతో మాట్లాడి వివరణ ఇవ్వవలసిందిగా కోరారు.



## కామారెడ్డి జిల్లా వరద ప్రభావిత ప్రాంతాలకు సిద్ధం చేసిన తక్షణ-శాశ్వత నిధుల ప్రతిపాదనలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లి తక్షణ పనులకు నిధులు రూ. 22 కోట్లు.. శాశ్వత పనులకు రూ. 130 కోట్లు.. ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు అతి భారీ వర్షాలు కామారెడ్డి జిల్లా లో బీభత్సం సృష్టించాయి. వరదలు భారీ నష్టాన్ని కలిగించాయి.రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు కామారెడ్డి అతలాకుతలం అయింది. భారీ వర్షంతో వరదలు పోటెత్తాయి.చెరువులు, కుంటలు నిండిపోయి పొంగిపొర్లాయి. రోడ్లపై వరద చేరి చెరువులు, నదులను తలపించాయి. అనేక చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. మొత్తంగా కామారెడ్డి పట్టణం వరదల్లో చిక్కుకుపోయింది.పలు మండలాల్లోనూ వరదలు పొంగిపొర్లాయి. కార్లతోపాటు మనుషులు కొట్టుకుపోయారు. ఉవ్వెత్తున ముంచుకొచ్చిన వరద వల్ల జాతీయ రహదారి మూసుకుపోయింది.వరద బీభత్సం నేపథ్యంలో పోలీసులు, అధికారులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. అధికార యంత్రాంగం అంతా సహాయక చర్యల్లో తలమునకలైంది.జిల్లాలో వరద బీభత్సాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే ద్వారా వీక్షించారు. వరద నష్టం వివరాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాలతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం (ఆగస్టు 29) అధికారులతో సమావేశమయ్యారు. వరద నష్టాన్ని అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు.దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రాథమిక గణాంకాలు సేకరించారు. అన్నింటిని క్రోడీకరించారు. చివరికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.కామారెడ్డి జిల్లాలో భారీ వర్షానికి జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేశారు. శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

మొత్తం 633 తక్షణం పనులకు రూ. 22.47 కోట్లు, శాశ్వత పనులకు రూ. 130.37 కోట్ల నిధులు కావాలని ప్రతిపాదిస్తూ కలెక్టర్?కు నివేదికలు అందజేశారు.

**శాఖల వారీగా వివరాలు**

ఇరిగేషన్ శాఖ : 93 తక్షణ పనులకు రూ. 1.0385 కోట్లు %-% శాశ్వత పనులకు రూ. 33.7860 కోట్లుఆర్ అండ్ బీ శాఖ : 79 తక్షణ పనులకు రూ. 3.461 కోట్లు %-% శాశ్వత పనులకు రూ. 61.194 కోట్లుపంచాయతీ రాజ్ శాఖ : 48 తక్షణ పనులకు రూ. 15.0415 కోట్లు %-% శాశ్వత పనులకు రూ. 11.502 కోట్లుఆర్.డబ్ల్యు.ఎస్ శాఖ : 18




తక్షణం పనులకు రూ. 2.25 కోట్లు %-%విద్యుత్ శాఖ : తక్షణం పనుల (డీటీఆర్? అండ్ పోల్స్ కోసం) కింద రూ. 2.09 కోట్లుకామారెడ్డి మున్సిపాలిటీ : 104 తక్షణం పనులకు రూ. 11.06 కోట్లు %-% శాశ్వత పనులకు రూ. 13.266 కోట్లుబాన్సువాడ మున్సిపాలిటీ : 4 తక్షణం పనులకు రూ.35.86 లక్షలుబిచ్కుంద మున్సిపాలిటీ : తక్షణం ఒక పనికి రూ. 7.50 లక్షలు, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ : 5 తక్షణం పనులకు రూ. 20.30 లక్షలువైద్య ఆరోగ్య శాఖ : 40 శాశ్వత పనులకు రూ. 47.30 లక్షలుజిల్లా పంచాయతీ శాఖ: 38 శాశ్వత పనులకు రూ. 1.0557 కోట్లువిద్యాశాఖ: 203 శాశ్వత పనులకు రూ. 9.0975 కోట్లు: ఇక పంట విషయానికి వస్తే..అతి భారీ వర్షాలు కామారెడ్డి జిల్లావ్యాప్తంగా కూడా జల ప్రళయమే సృష్టించాయి. పంట పొలాలు, రహదారులు, నదులు, వాగులు, వంకలు అనే తేడా లేకుండా అన్నీ ఒకే రీతిలో కలిసిపోయాయి.ఎక్కడ చూసినా వరద నీరు తప్ప మరోటి కనిపించని దుస్థితి కొనసాగింది. పంట పొలాల్లోకి వరద చేరడంతో పూడిక పేరుకుపోయింది. ప్రస్తుత పరిస్థితి చూస్తే.. ఇప్పట్లో పంట పొలాలు వినియోగంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఇక జిల్లాలో 32,907 ఎకరాలలో పంట నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.

## సచివాలయ నగర్ లో అంగరంగ

## వైభవంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

### - సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన

### గజరాజ్ ఉత్సవ కమిటీ

**, వనస్థలిపురం నీలగిరి వార్త:**

వనస్థలిపురం డివిజన్ సచివాలయ నగర్ లో గజరాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ నీల అరవింద్ మాట్లాడుతూ..మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెయ్యి మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో హర్ష, శివ, చిట్టిబాబు, రాజు, శ్రీను, సురేష్, సృజన్, కుశాల్, తదితరులు పాల్గొన్నారు



## గంగమ్మ చెంతకు ...గౌరి పుత్రుడు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 10వ వార్డు పరిధి శాంతినగర్ లో చిన్నారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సోమవారం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జనం చేశారు. అంతకు ముందు నిర్వహించిన లడ్డు వేలం పాటలో గణేష్ పెద్ద లడ్డుకు రికార్డు ధర పలికింది. కళ్లెం కరుణాకర్ రెడ్డి 17వేల రూపాయలకు,చిన్న లడ్డు లింగస్వామి 5 వేల రూపాయలకు గణేష్ లడ్డూలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కరుణాకర్ రెడ్డిని ,లింగ స్వామిని ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు.



## యాలాల్ మాజీ ఎంపీపీ

## బాలేశ్వర్ గుప్తాకు మాతృవియోగం

**తాండూరు, సెప్టెంబర్ 1 :**

యాలాల్ మండలం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాకు మాతృవియోగం. సోమవారం యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాతృమూర్తి తాళ్లపల్లి సరోజనమ్మ ఆకస్మికంగా మరణించారు. విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తాండూర్ పట్టణంలోని వాసవి కాలని లోని నివాసానికి వెళ్లి సరోజన్నమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. చీఫ్ వీఫ్ తోపాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, బీదర్ రాజశేఖర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

## - ధన్యవాదాలు తెలిపిన డిఎస్పీ

**తాండూరు, సెప్టెంబర్ 1 :**

తాండూరులో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం వేడుకలు ముగియడంతో తాండూరు డిఎస్పీ బాల కృష్ణా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ఎస్పీ నేతృత్వం,సూచనలతో తాండూరు పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సజావుగా ప్రశాంతంగా ముగిసిందన్నారు. ఇందుకు సహకరించిన పరిగి డిఎస్పి శ్రీనివాస్, డిటిసి డిఎస్పి శ్రీనివాస్, ఆర్ డిఎస్పీ వీరేష్ లు, మోమిన్పేట్,దారుర్,పరిగి, సీసీఎస్,డబ్ల్యూపిఎస్,ఎస్బి, సిఐలు సిబ్బంది, వివిధ పోలీస్ స్టేషన్లు ,ఇతర విభాగాలైన ఎ ఆర్ , ఐటి కోర్ సీసీఎస్ ల నుండి వచ్చిన ఏస్ ఐ లు, ఎ ఎస్ లు, సిబ్బంది, ప్రత్యేకంగా తాండూరు టౌన్ సిఐ ,ఎస్ఐ లు వారి టీం, తాండూరు రూరల్ సీఐ ,ఎస్ఐలు వారి టీం అందరూ 16 గంటలకు పైగా నిర్విరామంగా మనస్ఫూర్తిగా విధులు నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా మాకు ఒకరికొకరు సహకరించిన రెవెన్యూ , మున్సిపల్, గ్రామపంచాయత్, విద్యుత్, ఆర్అండ్ బీ , ఇంకా ఇతర శాఖల సిబ్బందికి, ఎప్పటికప్పుడు మా సలహాలు పాటించి, మాకు సూచనలు ఇచ్చిన హిందూ ఉత్సవ సమితి కి, మంటపాల నిర్వాహకులకు, మాకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ, మా సూచనలను ప్రజలకు చేరవేసిన ప్రెస్ అండ్ మీడియా సోదరులకు, తాండూరు పట్టణంలోనీ హిందూ, ముస్లిం సోదరులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## చంద్రబాబు చరిత్ర నిలిచిపోయే

## పథకాల ప్రవేశపెట్టారు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తొలిసారిగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసనసభలు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు . తెలుగుదేశం నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశాబ్ద కాలంలో నాలుగు సార్లు సీఎం గా బాధ్యతలు స్వీకరించి దేశ చరిత్రలో నిలిచిపోయే ఎన్నో సంస్కరణలో పథకాలు ఆయన ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ కొవ్వూరు నియోజకవర్గం పరిశీలకులు గొర్రెల శ్రీధర్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు ఊనగట్ల సొసైటీ అధ్యక్షులు బొల్లిన శివ నాగేంద్ర స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 2

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో బి ఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల అర్వేశ్ తండ్రి మీసాల పుల్లయ్య ఇటీవల మరణించడంతో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ పుల్లయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఆయన వెంట మద్దిరాల మండలం అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి ముకుందాపురం మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి ఉపేందర్ రెడ్డి మూరగుండ్ల శ్రీను రేసు జగదీష్ మీసాల పరశురాములు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సలుకునూర్ అంగన్వాడి కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

- ఆటపాటల విద్య - అంగన్వాడి విద్య

దామరచర్ల ప్రాజెక్టు సిడిపివో చంద్రకళ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 1

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం %జుజజజు% డే( ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్) కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ 3 -6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రమునకు పంపించాలని తల్లులకు తెలియ చేశారు .పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య అక్షరాలు అంకెలు యూకేజీ ఎల్కేజీ, పాఠాలు నేర్పిస్తారని తల్లులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ , హెడ్మాస్టర్ వెంకన్న , సూపర్వైజర్ రజిని, అంగన్వాడీ టీచర్స్ సంజాత, జ్యోతి, ఆయా సత్యవతి ,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 01,

మండలంలోని ప్రాథమిక పాఠశాల నర్సింహులగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును( జీ.వో నెంబర్బి 25) విరుద్ధంగా మండలం మార్చి వేరే మండలానికి పంపించటం మండల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అని, సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి కలిసి నరసింహ విన్నవించడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి అక్రమ డిప్యూటేషన్ పేరుతో మండలం నుండి మునుగోడు మండలానికి డిప్టేషన్ వేసిన ప్రధానోపాధ్యాయురాలును వెనక్కు పంపించాలని, గతంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ని కోరడం జరిగిందని అయినా గాని ప్రధానోపాధ్యాయురాలిని నరసింహుల గూడెం పంపించకుండా మునుగోడులో విధులు నిర్వహించే విధంగా నిబంధనను అతిక్రమించి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఆమె వేతనానికి సంబంధించిన బిల్లు కూడా ఎస్టీఓలో ఇచ్చారని, వారి వేతనం నిలుపుదల చేయాలని మాజీ సర్పంచ్, గ్రామస్తులు, యువజన సంఘాల వారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినా వినకుండా మండల విద్యాధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుమ్మక్కై వేతనము చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. మండలం నరసింహంగూడ పాఠశాలకు ప్రభుత్వం వారిని అపాయింట్మెంట్ చేస్తే, మునుగోడు మండలంలో విధులు నిర్వహిస్తే ఏ విధంగా వేతనం చేస్తారని గతంలో పలుమార్లు టీ.ఎస్.యు.టి.ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రాలు కూడా ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని అందుకే వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్మెంట్ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీ.వో .నెంబర్ 25 ను విడుదల చేసిందని, దాని ప్రకారం ఏ మండలంలో ఉన్న ఉపాధ్యాయులను ఆ మండలంలోని వర్క్ అడ్జస్మెంట్ చేయాలని నిబంధనలు ఉన్నాయని, వాటిని తుంగలో తొక్కిన అధికారుల పైన చర్యలు తీసుకొని నరసింహుల గూడెం పాఠశాలలో 16 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారని ఇది ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధమని, 11 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధన ఉన్నదని, దాని అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు. సోమవారం స్వయంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కి వెంటనే నరసింహులగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును వెనక్కి పంపించాలని చెప్పడం జరిగిందని ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఆమెను వెనక్కు పంపించాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు మరియు నర్సింహులగూడెం గ్రామస్తులు మరియు తల్లిదండ్రుల సహకారంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి పేద విద్యార్థులకు న్యాయం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు జింకల సత్యనారాయణ కాస్పరాజ్ వెంకన్న పాల్గొన్నారు.



# వినాయకుని దయతో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి

రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేస్తున్నాము

మార్కెట్ లో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేస్తాము

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వినాయకుని దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తున్నామని మార్కెట్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని వినాయకున్ని కోరుతున్నానని ఆయన అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాడుగుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం విఘ్నేశ్వరుని దయతో సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం నాట్లు వేస్తున్నారని, రైతులకు ఎరువులకు ఎటువంటి కొరతలేదని జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రైతులకు ఎరువుల కొరత లేకుండా సరఫరా చేస్తామని ఆయన అన్నారు. వ్యాపారులు రైతులు కలిసి పనిచేసి మార్కెట్ సజావుగా జరగడానికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రైతులకు వ్యాపారులకు కమిషన్ దారులకు,దడవాయిలకు గుమస్తాలకు ఆయన గణేష్ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ ఫజియుద్దీన్, డైరెక్టర్లు దరావత్ వీరన్న నాయక్, పచ్చిపాల వెంకన్న, గోపగాని వెంకన్న,, వుప్పల సత్యనారాయణ, సత్తి రెడ్డి, దామోదర్ రెడ్డి, నరసింహ చారి, కేశవులు, కరీం, వ్యాపారులు కక్కిరేణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు





# దేవరకొండ లో ఎల్ఐసి 69వ పుట్టినరోజు వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసి పాత్ర ఎంతో ఉందని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ అన్నారు. ఎల్ఐసి 69వ పుట్టినరోజు పురస్కరించుకొని దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, విశిష్ట అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించి మొక్కలు నాటి, మొదటి ప్రీమియం పాలసీదారునికి సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ఎల్ఐసి ఇండియాలో గొప్ప ఇమేజ్ ని సంపాదించుకుందని అన్నారు. 14 లక్షల ఏజెంట్లతో కోట్లాది రూపాయల వ్యాపారం నిర్వహిస్తూ , నమ్మకానికి ఎల్ఐసి ఒక బ్రాండ్ అంబాసిడర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ డి .రాధాకృష్ణ ఎస్ జాన్, లియాఫీ నాయకులు గాజుల రాజేష్ ,బుడిగ వెంకటయ్య ముదిరాజ్, బద్దెల సత్యనారాయణ యాదవ్, గులాం మహమ్మద్, లక్ష్మయ్య, కె .పాండు ,ఏఓఐ నాయకులు కె. రామన్ ,చిన్న రామస్వామి, పర్వత్ రెడ్డి, బ్రియాజ్ నాయకులు మద్దెల వెంకటయ్య, బెజవాడ శేఖర్, ఏవో అలివేలు ,అపర్ణ, శైలజ, ఐసీయూ నాయకులు నరేందర్, శేఖర్, ఆంజనేయులు, తదితరులు డెవలప్మెంట్ ఆఫీసర్స్ లిమ్యా నాయక్, శంకర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.




# మునగాల మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన నారాయణగూడెం గ్రామప్రజలు

నీట మునిగిన పంట పొలాలకు నష్టపరిహారం అందించాలి బీసీ కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణయాదవ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 1

మునగాల:మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామ ప్రజలము మా నారాయణగూడ గ్రామంలో విష జ్వరాలతో 200 కుటుంబాలు డెంగ్యూ మలేరియా తో బాధపడుతున్నాం మా ఊరు కి అనుకొని మునగాల చెరువు ఉన్నది హా మునగాల చెరువు నిండి మా ఊరికి హా నీరు అనుకొని రావడం వలన దోమలు మరియు ఇతరత్రా క్రిములు ప్రబలి ప్రజలు అనారోగ్యం తో బాధపడుతూ కోదాడ, ఖమ్మం మరియు హైదరాబాద్ నగరాలకు వెళ్ళి మరి లక్షలు లక్షలు చికిత్సా కొరకు ఖర్చు చేసుకుంటున్నారు పేద ప్రజలు హాస్పిటల్ నిర్వహణ ఖర్చులో చేసుకొని అప్పుల పాలు అవుతున్నారు వీళ్ల అందరూ నిరుపేద కుటుంబల బిడ్డలు కావడం వల్లన అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే స్పందించి హా చెరువు నీరు అలుగు తగ్గించి అలాగే హా వరదలు కి మునిగిపోయిన పంట పొలాల సుమారు 150 ఎకరాల వరి పంట మునిగిపోవడం జరిగింది, వారు మందు కట్టలు ట్రాక్టర్ కిరాయిలు నాటు కూలీలు పెట్టి నష్టపోయినారు కావున వారికి నష్టంపరిహారంఅందించాలిఅని బీ.సీ.యువజనసంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ డిమాండ్ చేయడంజరిగింది,

ఈపేద కుటుంబాలకు న్యాయంచేయకుంటే కోదాడ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి గారి క్యాంప్ ఆఫీస్ ని ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించడంజరిగింది, ఈకార్యక్రమంలో గడ్డం లక్ష్మీనారాయణ,సామిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మంగయ్య, కంప్యూటర్ శ్రీను ,జగన్నాథం, గడ్డం నాగరాజు,మిట్టగడుపల శ్రీను ,తొండల గురవయ్య, నవిల వెంకన్న కాంపాటి శీను, ఉపేందర్, కొండ నాగరాజు, మిట్టగణుపుల నాగయ్య, కొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో భగ్గుమన్న బి ఆర్ ఎస్ శ్రేణులు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 1

కాలేశ్వరం పైన వేసిన కమిషన్ రిపోర్ట్ మీద అసెంబ్లీలో జరిగిన చర్చల్లో ప్రతిపక్షాల గొంతు నొక్కి కేటీఆర్, హరీష్ రావు లను మాట్లాడ నీయకపోవడంపై అదే విధంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ పై లేని పోనీ అబాండం మోపి కాలేశ్వరంపై జరుగుతున్న కేసును సిబిఐ అప్పజెప్పడం పైకి తీవ్రంగా ఖండించడం మిర్యాలగూడ బారాస శ్రేణులు మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన కార్యక్రమము పార్టీ అధిష్టానం పిలుపునిచ్చింది. దీనికి గాను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సూచన మేరకు మాజీ ఎమ్మెల్యే, మాజీ అగ్రో చైర్మన్ తిప్పన విజయ స్వామి రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా తిప్పన వ విజయ్ సింహ రెడ్డి మాట్లాడుతూ ఆర్ దశాబ్దాల కలాం సహకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి డిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా రాష్ట్ర అవతల అనంతరం ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో వృద్ధి చేశారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పట్ల అక్కసు వెళ్ళ గక్కుతూ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకుండా కాలం వెలదీస్తూ కాలేశ్వరం పై లేని పోనీ పనికిమాలిన అభండాలు వేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజి నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎర్రమల్ల దినేష్, ఎండి మోసిన్ అలీ, ఎండి యూసుఫ్ అతి రామ్ నాయక్, కుందూరు విరకోట్ రెడ్డి, బాలాజీ నాయక్, పద్మ శెట్టి కోటేశ్వరరావు, రవి నాయక్ కుర్ర శ్రీను నాయక్, పుట్టల సందీప్, మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, వార్డు ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఉట్లు కొట్టిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ బహుమతులు

దేవరకొండ నీలగిరి వార్త

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వినాయక మండపం వద్ద ఉట్లు గోపూజ మహా అద్భుతంగా జరిగిందని, ఇది పదికాలాలపాటు గుర్తుండిపోతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఐదవ రోజు అయ్యప్ప నగర్ యూత్ సేవ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు . అనంతరం చిన్నారులతో ఊట్లు సంబరాలను నిర్వహించడంతో చిన్నారులలో ఆనందాలకు అవధులు లేకుండా పోయాయని అన్నారు. ఈ సందర్భంగా మా యొక్క లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మిత్ర ఆధ్వర్యంలో ఊట్ల విజేతకు, రాధాకృష్ణ వేషాధారణలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందించడం జరిగింది. మరొకసారి మహిళలకు చిన్నారులకు వినాయక చవితి నవరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి లయన్స్ డిసిచేరుపల్లి యల్లయ్య జయలక్ష్మి, చేపూరి భీష్మ చారి, శ్రీరామోజు శ్రీనివాస చారి ,ఎస్బి నిరంజన్, నిర్వాహకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ అసెంబ్లీకి వస్తే కాంగ్రెస్ పెద్దలు పారిపోవడం ఖాయం. - కరుణాకర్ రెడ్డి

నీలగిరి వార్త/మిర్యాలగూడ/సెప్టెంబర్ 1

వేములపల్లి: అసెంబ్లీలో ఒక్క హరీష్ రావుకు సమాధానం చెప్పలేని కాంగ్రెస్ పెద్దలు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పారిపోవడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు, సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అనతి కాలంలోనే ప్రాజెక్టును నిర్మించి వృధాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి తెలంగాణ బీడు భూములను పంట పొలాలుగా మార్చిన బిఆర్ఎస్ పార్టీ అసభ్యకరంగా మాట్లాడడం తగదు అని అన్నారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఆరూ గ్యారంటీ లను అమలు చేయకపోగా వాటిని కప్పిపుచ్చడానికి బిఆర్ఎస్ పార్టీ పై బురద జల్లుతూ కాలం వెళ్లపుచ్చుతున్నారని అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టుకు చిన్నచిన్న పగుళ్లు వస్తే వాటిని పునరుద్ధరించి రైతులకు నీళ్లు అందించాలి కానీ దానిపైన పెద్ద చర్చ పెట్టి బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బదనానం చేయడం తగదని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ప్రజలు చూస్తున్నారాని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్,కాట్రగడ్డ రాజగోపాల్, తంగేళ్ల సైదిరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ నగర్ లో గణేష్ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేటలోని శ్రీశ్రీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద 22వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. శ్రీశ్రీ నగర్ గణేష్ మండపం వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతిరోజు జరిగే పూజా కార్యక్రమాలలో కాలనీలోని ప్రజలందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. సోమవారం రాత్రి మిక్కినేని శ్రీనివాస్, గాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రంగరాజు రుక్మారావు, బడుగుల శ్రీనివాస్ యాదవ్ , దొంతిరెడ్డి సైదిరెడ్డి, ముదిరెడ్డి రమణారెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్, కడియం గిరి మాజీ, ఇంకా విజిత కవిత, రేణుక ,ప్రవీణ, లక్ష్మి, రాజు సందీప్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులతో ఏఐటీయూసీ నాయకుల సమావేశం

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సుతారీ సెంట్రింగ్ సంగం భవనాల్లో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఇసుక మొరంకు ప్రతిరోజూ ప్రభుత్వ అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకపోవడం వల్ల ధరలు పెరిగి వాహనాలు సీజ్ అవుతున్నాయని దీంతో ఫైనాన్స్ వారు కూడా బండ్లను తీసుకోనికపోతున్నారని తెలిపారు ఇసుక మొరం లభ్యత లేకపోవడం వల్ల ఇండ్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో గాజుల పోశెట్టి ఎల్లా దేవరాజు ముఖ్యరా రమేష్ తోట రమేష్ జారాతి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీగణపతి యూత్ భగవంతరావునగర్ లో కుంకుమ పూజ కార్యక్రమం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో లక్ష్మీగణపతి యూత్ భగవంతరావునగర్ లో కుంకుమ పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీసేల్స్ పట్టణ అధ్యక్షుడు నాగుల రాము గౌడ్ కుటుంబ సమేతంగ పాల్గొని కుంకుమ పూజ చేసుకునే మహిళలను కండువాలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో దాదాపు 100 పైగా మహిళలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్వాకులు నరేష్ సాయి వినయ్ టిల్లు శివ ఆవలి మహేందర్ సాగర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంగ్లాండ్ లో వేములవాడ వాసులు ఘనంగా గణేష్ నిమజ్జనం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

యునైటెడ్ కింగ్డమ్ లోని సౌత్ ఆమ్టన్ నగరంలో తెలంగాణకు చెందిన ఒక కుటుంబం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు గణేష్ నవరాత్రుల సందర్భంగా సాయిని అనిల్ అజయ్ సోదరులు తమ నివాసంలో వినాయకుని ప్రతిష్టించారు. ఘనంగా పూజలు నిర్వహించి సోమవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూకే లో చాలా సంవత్సరాలుగా స్థిరపడిన ఇరువురు సోదరుల కుటుంబం ప్రతిఏటా గణేశ నవరాత్రులను ఘనంగా నిర్వహించడం

ఆనవాయితీ ఇందులో భాగంగానే ఈ ఏడు గణేశ నిమజ్జనం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సాయిని దేవయ్య కుటుంబ సభ్యులు విజయ సౌమ్య శ్వేత మన్మిత ఆర్షద్ అశ్వత్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే జర అధికారులు పట్టించుకోండి సార్...!!!

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్1



మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలో రహదారి అధ్వానంగా తయారయ్యాయి. ఏండ్లుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు కష్టంగా మారింది. అసలే వర్షాకాలం చినుకు పడితే రోడ్లన్నీ సముద్రాన్ని తలపించేలా అద్వానంగా తయారవుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వాహనదారులతో కొద్దిగా ఉండే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి వర్షం నీటికి సముద్రం గా మారింది. రెండు అడుగుల నీరు లోతులో నడవడం తో ప్రజలు అవస్థ పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని గోతులుగా మారిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీనికి తోడు ఎత్తు ఫలాలుగా మారినా రోడ్లలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి.ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిల్వ ఉన్న నీటిని తొలగిస్తే ప్రజల ప్రయాణం సజావుగా సాగుద్ది. రోడ్డు ప్రక్కన డ్రైనేజీ లేక వర్షపు నీరు నిల్వ ఉంటుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటితో దోమలతొ ఇబ్బంది పడుతున్నారనితెలిపారు. మండలస్థాయి అధికారికి. గ్రామపంచాయతీకార్యదర్శి కి తెలియపరిచిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు, ప్రయాణికులు తెలియపరిచారు.

# రిజర్వేషన్ల ఆమోదం బీసీల విజయం

## జాతీయ బీసీ సంక్షేమసంఘం సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు పానుగోటి రంగా

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 1




మునగాల: తెలంగాణలో చారిత్రాత్మకంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది, ఇది రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితంగా బీసీల సమిష్టి విజయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మ ట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వడమే లక్ష్యంగా, పంచాయతీ రాజ్ చట్టం%-%2018, పురపాలక చట్టం%-%2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లులు ప్రవేశపెట్టడం, వాటిని అసెంబ్లీ ఆమోదించడం సంతో షకరమైన పరిణామమన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చల అనంతరం అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్లులకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధం కావడం తెలంగాణ రాజకీయ,సామాజిక చరిత్ర లో కీలక మలుపుగా నిలిచిందని, ఇది బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పునాది వేస్తుందని అని అన్నారు.

# మంత్రి పర్యటనలో విలేకరులకు నిర్లక్ష్యం...!?

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు!?

## సభ వేదికకు దూరంగా విలేకరులు!??

వి మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి

సాక్షాత్తు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి పర్యటనలో విలేకరులకు నిరాసే ఎదురయింది. ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన మంత్రి పవన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే కార్యక్రమానికి సోమవారం ముహూర్తం పెట్టారు. విశాఖపట్నం పర్యటన అనంతరం అనకాపల్లిలో ప్రారంభోత్సవాలు చేసి మాడుగుల వచ్చిన వైద్యశాఖ మంత్రి కార్యక్రమానికి విలేకరులకు ప్రజాప్రతినిధులు ఆహ్వానించకపోవడం చూస్తుంటే మీడియా వ్యవస్థపై కూటమి నేతలు చూపుతున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. మంత్రి పర్యటన సందర్భంగా సభా వేదిక ఏర్పాటు చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు విలేకరులకు సమాచారం అందించకపోగా మంత్రి ప్రసంగం సమయంలో విలేకరులు వచ్చారో లేదో కూడా పట్టించుకోక పోవడం చూస్తుంటే మీడియా వ్యవస్థపై అధికార ప్రభుత్వం ఎంత శ్రద్ధ చూపుతుందో ఇట్టే అర్థమవుతుంది. ఎన్నికల ముందు మండలాల్లో గల విలేకరులు అందరినీ పేరుపేరునా పిలిచి తమకు సహకరించమని కోరే నేతలు చోటామోటా నాయకులు మండల స్థాయి ప్రజాప్రతినిధులు పదవులు చేపట్టిన అనంతరం మంత్రులు పర్యటన ఎమ్మెల్యేల పర్యటనను విలేకరులకు తెలియజేయడం లేదంటే విలేకరులను ఏ విధంగా చూస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఈ ప్రాంతా నేతల తీరు చూస్తుంటే విలేకరులను చారులో కరివేపాకు మాదిరిగా భావిస్తున్నారు అనక తప్పదు. మాడుగులలో సుమారు 5:30 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఆ విషయం బహిర్గతం చేసిన మంత్రి ప్రసంగం ప్రజలకు తెలియజేసేందుకు వారధిలా నిస్వార్థంగా సేవలు అందించే విలేకరులకు కనీసం చెప్పకపోవడం చూస్తుంటే సమాజంలో నాలుగో స్తంభమైన మీడియా వ్యవస్థ పట్ల ఎంత గౌరవం చూపుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు తమ తీరును మార్చుకొని జరిగే సభలో సమావేశాలు కార్యక్రమాల వివరాలు మీడియాకు తెలియజేయాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.



# ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలతో సమావేశమైన మండల విద్యాధికారి: లావూరి బాలు

## పాఠశాలకు గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో బోర్డులు కూడా అదే విధంగా ఉండాలి

నీలగిరి వార్త/మిర్యాలగూడ/ఆగష్టు 1

సోమవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మండల వనరుల కేంద్రం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి విద్యార్థి వివరాలు యుడైస్ ప్లేస్ లో నమోదు చేయగలరని, ఏడు సంవత్సరాలు గల విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పాఠశాలకు వచ్చి ఉచితంగా చేయించుకోవాలని, ప్రతి విద్యార్థి కి %ూ్రూూ= ×ఖ% జనరేట్ చేయ వలనని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండవలెను పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో అదేవిధంగా పాఠశాలల బోర్డులు ఉండవలెను మూసివేసిన పాఠశాలలు రికార్డులు ఎంఆర్సి కేంద్రానికి అప్పగించవలెను లేనిచో క్రిమినల్ కేసులు నమోదు చేయించబడును అడ్మిషన్ రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోగలరని ఎలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్చకూడదని సమావేశంలో సూచనలు ఇవ్వడం జరిగింది సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు మండల విద్యాధికారి మిర్యాలగూడ



# మానవత్వం మరచిన తల్లి.. అప్పుడే పుట్టిన శిశువును నీటి తొట్టిలో పడేసిన కసాయి తల్లి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్1



మునగాల:మానవత్వం మరిచి అప్పుడే పుట్టిన శిశువులను నీటి తొట్టిలోపడేసి వెళ్తున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ఆదివారం మగ శిశు వును రోడ్డు పక్కనే ఉన్న,నీటీ తొట్టిలోస్థానికులు గుర్తించారు. రాను రాను జనాల్లో మానవత్వం మంట కలిసి పోతుంది. పదినెలలు మోసి.. ప్రాణాలకు తెగించి పురుడుపోసిన తల్లి.. కన్న పేగు బంధాన్ని తెంచుకుంటోంది. ఆభం.. శుభం తెలియని అప్పుడే పుట్టిన శిశువులను నీటితొట్టిలో వదిలేసి వెళ్తున్నారు. మగ శిశు వును ముండ్ల ముందు వదిలేసి వెళ్లిన అమానుష ఘటన తిమ్మారెడ్డిగూడెంలో చోటుచేసుకుంది. కీతవారి గూడెం-మునగాల ప్రధాన రహదారి మధ్యలో ఉన్న తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో రోడ్డు పక్కన నీటి తొట్టిలో అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెళ్లారు. చిన్నారి అరుపులు విన్న అక్కడే ఆడుకుంటున్న కొందరి చిన్నారులు విని స్థానికులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు స్థానిక ఆర్ఎంపీతో ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి దారుణానికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలంటు స్థానికులు పోలీసులను కోరారు. విషయం తెలుసుకున్న మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకునీ విచారణ జరిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులను వీలైనంత త్వరగా పట్టుకుంటామని అన్నారు.

# వేములవాడలో మహా గర్జన సన్నాహక సదస్సు

## - ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో మహా గర్జన సన్నాహక సదస్సు జరిగింది సడిమెల శోభరాణి వికలాంగుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని వికలాంగులకు పెన్షన్ 6000 వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులకు డయాలసిస్ రోగులకు పెన్షన్ 4000 ఇవ్వాలని కండరాల క్షీణత కలిగినవారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలని గతంలో కోరానని అన్నారు శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా నేటికి 40 లక్షల పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ పార్టీని నిందించవలసిన ప్రతిపక్ష నేత కేసీఆర్ మౌనంగా ఉంటున్నాడంటే దొరకు పెన్షన్ దారుల సమస్యలు అక్కర్లేదన్నట్టు ఫామ్ హౌస్ లో ఉంటు కెసిఆర్ దొంగ వ్యవహారాన్ని 40 లక్షల పెన్షన్ దారులు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే మహా గర్జన సభలో వేములవాడ నియోజకవర్గం నుండి పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీసి మరి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మహా గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ గుండ తామస్ ఆవునూరి ప్రభాకర్ ఎనుగందుల బిక్షపతి జింక శ్రీధర్ మాదిగ సామర్ల ప్రతాప్ మాదిగ సాహిత్య దేవరాములు దెయ్యాల నారాయణ మాదిగ మరియు వికలాంగులు వృద్ధాప్యలు వితంతులు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిఖార్సైన తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపిద్దాం

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిఖార్సైన తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి తోడు నిలుద్దామని భారత ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆత్మప్రబోధానుసారం ఓటు వేసి ఆయన్ను గెలిపిద్దామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను ప్రత్యేకంగా కలిసి... సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయనతో పాటు లంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగు రాజకీయ నాయకుల హవా క్రమంగా తగ్గిపోతున్న తరుణంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి ఎన్నిక పోటీలో ఉండటం మన అందరికీ సంతోషకరమైన విషయమన్నారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు, పుచ్చలపల్లి సుందరయ్య, నీలం సంజీవరెడ్డి , వి.వి.గిరి, పీవీ నరసింహరావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, ఎన్టీ రామారావు తర్వాత మన తెలుగువారిని నిలుపుకోవాల్సిన బాధ్యత సాటి తెలుగు బిడ్డలుగా మన అందరిపై ఉన్నదని గుర్తు చేశారు. ప్రస్తుత మోడీ పాలనలో దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నీ ప్రమాదంలో పడ్డాయని... అందుచేత, రాజ్యాంగం మీద సంపూర్ణ అవగాహన... దాన్ని ఆకలింపు చేసుకున్న వ్యక్తినే ఇండియా కూటమి బరిలోకి దింపిందని చెప్పారు. భారత రాజ్యాంగం పరిరక్షించబడాలంటే... ఉప రాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలవాల్సిన అనివార్యత ఉందని గుర్తు చేశారు. అంత న్యా కోవిదుడి గెలుపుకోసం తాము కృషి చేస్తామని మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు.



# కరీమాబాద్ కషికుంట ఫ్రెండ్స్ గణపతి నవరాత్రుల సందర్భంగా

### మహా అన్న ప్రసాద వితరణ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




సోమవారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కరీమాబాద్ కషికుంట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 20 ఫీట్ల గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమం అన్నదాన కార్యక్రమానికి హాజరైన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మద్దూరి శ్రీధర్, గంద్రాతి రజినీకాంత్, గంద్రాతి శ్రీకాంత్, గంద్రాతి రాజు, గంద్రాతి రఘువీర్, గంద్రాతి రాకేష్, తరాల అనిల్, తరాల సునీల్, కూసం సునీల్, తరాల రమేష్, తరాల కుమారస్వామి, షాబోతు హరీష్, ఆకుతోట భాస్కర్, సోయం దుర్గ ప్రసాద్, భోల్లం సంజీవ్, ఆకుతోట శ్రవణ్ రాజ్. పాల్గొన్నారు

# భక్తి తోనే మోక్షం అధ్యాత్మికతతో విశ్వశాంతి

### 108 రకాలతో వినాయకుడికి నైవేద్యం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



సత్యం ఇనిస్టిట్యూట్ లో ఘనంగా నవరత్రోత్సవాలు భక్తి మార్గంతోనే మోక్షం ప్రాప్తిస్తుందనీ, ఆధ్యాత్మికతో విశ్వశాంతి చేకూరుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. వరంగల్ లోని సత్యం కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం గణనాథునికి 108 రకాల ఫల, పిండి పదార్థాలతో నైవేద్యాలు సమర్పించారు. సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థల అధినేత, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తే సకల కోరికలు నెరవేరుతాయని అన్నారు. గత 24 సంవత్సరాల నుండి తమ సంస్థలో నవరాత్రి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా స్వామివారి కృపతో సుఖ సంతోషాలతో ఉండాలని రవికుమార్ ఆకాంక్షించారు.

ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రతీ ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించి ఆయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశ్యం తో వారి డ్రై ఫ్రూట్స్ గణపతిని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. గణపతి వేడుకలు ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి ఆకాక్షించారు.

# అమెరికా వాషింగ్టన్ డీసీలో గ్లోబల్ మున్నూరుకాపు మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రకటించి, మేనిఫెస్టోలో పెట్టి, పలుమార్లు ఊదరగొట్టి, ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పొందుపర్చకుండా రిజర్వేషన్స్ అమలు సాధ్యం కాదని తెలిసి కూడా ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ మభ్యపెట్టిందని ఆయన మండిపడ్డారు.గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన అమెరికాలోని లీస్ బర్గ్ వద్ద మహాసభ (కన్వెన్షన్) ఏర్పాటైంది.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సభకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం రాత్రి (ఇండియా లో సోమవారం ఉదయం) మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ మున్నూరుకాపుల జనాభాను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపడమే కాక మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మన మున్నూరుకాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ ను వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.మున్నూరుకాపులం సమాజానికి పెద్ద దిక్కుగా ఉంటూ కాపు కాసే వారమని, రైతుబిడ్డలమని, పదిమందికి అన్నం పెట్టే అన్నదాతలమన్నారు.మనం ఇటువంటి మంచి సభల ద్వారా మరింత సంఘటితమవుతూ ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం వైపు పయనిద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.ఈ విషయంలో మనం పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుద్దామని,2019లో ఆయన పార్టీ ఒకే ఒక్క సీటు గెలిచినా కూడా నిరాశ చెందకుండా ముందుకు సాగుతూ 2024లో పోటీ చేసిన అన్ని సీట్లను జనసేన గెల్చుకున్నదన్నారు.విదేశాలలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు గత ఎన్నికల సందర్భంగా తమ తమ స్వస్థలాలకు వెళ్లి ప్రచారంలో చురుకైన పాత్ర పోషించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అదేవిధంగా మన తెలంగాణ బిడ్డలు వీలు చూసుకుని స్వగ్రామాలను సందర్శిస్తూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాలని,ఆసక్తి ఉన్న వాళ్లు ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం చేశారు.మున్నూరుకాపులం ఆర్థికంగా ఎదిగేందుకు తమ పిల్లలను బాగా చదివించాలని,గుజరాతీలను ఆదర్శంగా తీసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని సలహానిచ్చారు.తాను 30 ఏండ్ల కిందట గాయత్రి గ్రానైట్స్ కంపెనీ స్థాపించి కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదిగి 2వేల మందికి ఉద్యోగాలిచ్చానని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఢిల్లీలోని జాతీయ పోలీస్ మెమోరియంలో నెలకొల్పిన 370 టన్నుల మ్యాన్యుమెంట్,కర్తవ్యపథ్ లో ప్రతిష్ఠించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు బ్లాక్ గ్రానైట్ అందించానన్నారు.మాజీ మంత్రి కే.టీ.రామారావు ఐటీ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని,3 నెలల కిందట డల్లాస్ నగరంలో బీఆర్ఎస్ సభ జరిగినప్పుడు ఆయనపై అభిమానంతో వేలాది మంది యువకులు హాజరైన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అమెరికాకు వచ్చే,వచ్చిన యువతకు తలెత్తే ఇబ్బందులను పరిష్కరిస్తూ కొండంత అండగా నిలవాలని గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్,ఆప్తా, నాట్స్,ఆటా సభ్యులను ఎంపీ రవిచంద్ర కోరారు.ఇమ్మిగ్రేషన్,వీసా విషయాలలో,చిరు వ్యాపారులు,పేద విద్యార్థులకు ఇక్కడ స్థిరపడిన మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగాలు రాక, కోల్పోయిన వారికి ఆశ్రయం కల్పించేందుకు



వాషింగ్టన్,చికాగో, న్యూయార్క్, న్యూజెర్సీ,లాస్ ఏంజిల్స్ వంటి నగరాల శివార్లలో భూములు కొని భవనాలు కట్టాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సూచించారు.విదేశాలలో ఇబ్బందులకు గురైన తెలంగాణ బిడ్డలకు తనతో పాటు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు.దేశమంతా కూడా ఇప్పుడు బీసీ వాదం బలంగా వినిపిస్తున్నదని, మున్నూరుకాపులం ఎవరి కంటే కూడా తక్కువ కాదని,ఇతరులను కించపర్చకుండా కలుపుకుంటూపోతూ నాయకత్వం వహించాల్సి ఉందన్నారు.మున్నూరుకాపులతో పాటు బీసీలను మరింత చైతన్య పర్చేందుకు,సంఘటితం చేసేందుకు ఈ మహాసభను ఏర్పాటు చేసిన రజనీకాంత్,వెంకట్,వారి మిత్ర బృందాన్ని ఎంపీ వద్దిరాజు అభినందించారు.అమెరికాలోనే కాకుండా ఇతర దేశాలలో స్థిరపడిన మీరంతా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇండియా మొత్తానికి ఉపయోగపడాలని, బహుజనుల అభ్యున్నతి కోసం సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు. బతుకమ్మ,దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది పండుగలను మరిపించే విధంగా ఉల్లాసభరిత వాతావరణంలో ఈ మహాసభ జరిగిందని, రుచికరమైన మన తెలంగాణ వంటకాలతో కడుపునిండా భోజనం చేశామన్నారు.ఈ సందర్భంగా మహాసభ నిర్వాహకులు ఎంపీ రవిచంద్రను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేశారు.అంతర్జాతీయ షూటింగ్ పోటీలలో ప్రతిభాపాటవాలు చాటుతూ సిల్వల్ మెడల్స్ గెల్చుకున్న పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి, జ్ఞాపికను ప్రదానం చేశారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన ఈ మహాసభలో ఇండియాలోని పలురాష్ట్రాలు,అమెరికా,కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా ఖతర్ తదితర దేశాలలో నివసిస్తున్న వందలాది పాల్గొన్నారు.మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,ప్రముఖ సినీ గేయ రచయిత,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్,సుంకర బాలకిషన్,చల్లా హరిశంకర్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,కొండా దేవయ్య,ప్రముఖ ఇంద్రజాలకులు సామల వేణు,చల్లా స్వరూపరాణి, మిరియాల రాఘవరావు, డాక్టర్ శివప్రసాద్,రాజలింగోల్ల శృంగాద్రి కుమార్ గంగవ్వ,జయశ్రీ, తదితర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు.ఈ మహాసభ సందర్భంగా వేసిన రంగురంగుల ముగ్గులు (రంగవల్లులు)అందరిని ఆకర్షించాయి, ఏర్పాటు చేసిన సింగీత విభావరి, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

# ఆడబిడ్డల పోరు గడ్డ... వరంగల్లో తొలి బతుకమ్మ వేడుకలు స్వాగతనీయం

### వరంగల్‌లో టూరిజం శాఖ తొలి బతుకమ్మ వేడుకను విజయవంతం చేస్తాం.

### పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆడబిడ్డల పోరుగడ్డ వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం స్వాగతనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలు వచ్చి నేల ఓరుగల్లు అని ఆమె పేర్కొన్నారు. అటువంటి వరంగల్ జిల్లాలో టూరిజం శాఖ నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం ప్రశంసానీయమని చెప్పారు. సోమవారం తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండీ వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరి పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ?పూలతో దేవున్ని కొలిచే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు. ?బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని సురేఖ వివరించారు. ?మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే, సమాజాన్ని, కుటుంబాలను కలిపే పండుగ అని చెప్పారు. ?ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా సంబరాలు చేస్తామన్నారు. ?ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవం చేస్తామన్నారు. మహిళలకు అత్యంత ప్రత్యేకమైన ఈ పండుగలో, ఎంగిలి పూలతో ప్రారంభించి తొమ్మిది రోజులు తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చి ఘనంగా జరుపుకుంటారన్నారు. బాధలను మరిచి, బంధువులతో కలిసి పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగే పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.




# వర్షపు నీటితో పెద్దమండవ ప్రజలకు ఇబ్బందులు.

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 1:**

మండల పరిధిలోని పెద్దమండవ గ్రామం బీసీ కాలనీలో వర్షపు నీరు పెద్ద సమస్యగా మారింది. కాసాని తిరుపమ్మ, వడ్డెబోయిన వెంకటి ఇళ్ల ముందు, టవర్ లైన్ బజార్‌లో షేక్ ఉద్దండు సాహెబ్ ఇంటి వద్ద వర్షపు నీరు మూడు నాలుగు వారాలుగా నీరు అలాగే నిల్వ ఉంది.గ్రామ ప్రజలు చెబుతున్నా, పంచాయతీ అధికారులు వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు కానీ సమస్యను పరిష్కరించడం లేదు. నిల్వ నీటితో దోమలు పెరగడం, చెత్త కుళ్లిపోవడంతో దుర్వాసన రావడం, ఆరోగ్య సమస్యలు వస్తాయనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు."ఇలా ఉంటే మేము అనారోగ్యానికి గురవుతాం" అని గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# సందర్శకుల కోసం సీపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక లౌంజ్ ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపిని కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గది (లౌంజ్)ని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం ప్రారంభించారు. సందర్శకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ లౌంజ్ ఏర్పాటు చేయబడింది. ఇందులో కూర్చునే సౌకర్యాలు, త్రాగునీటి సదుపాయం, పత్రికలు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించబడ్డాయి.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ %-% "ప్రజలు పోలీస్ కార్యాలయానికి వచ్చే సందర్భంలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ లౌంజ్ ఉపయోగపడుతుంది. ప్రజలకు సౌకర్యం కల్పించడం మా ప్రాధాన్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, డేవిడ్ రాజు తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# చింతపల్లి, స్వర్ణగిరి దేవాలయాల్లో వరంగల్ విష్ణు సహస్రనామ గ్రూపు పారాయణం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు ఆధ్వర్యంలో రెండవ షిరిడీగా పేరొందిన చింతపల్లి సాయిబాబా సన్నిధిలో సభ్యులు ఆదివారం ఉదయం సాయి చాలీసా, ఓంసాయి శ్రీసాయి జయజయ సాయి నామస్మరణతో పారాయణం చేసి అలరించారు. విహార యాత్రగా బయలుదేరి వెళ్ళిన 40 మంది సభ్యుల బృందం సాయంత్రం తెలంగాణ తిరుపతిగా పిలవబడుతున్న స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సైతం విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామాలు పఠించి ఆలయ అధికారుల, భక్తుల మన్ననలు పొందడం విశేషం. చింతపల్లిలో సాయి ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ నేతృత్వంలో పండితులు సభ్యులను సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ప్రతీ నెల గోవిందాద్రి గోశాలలో ఏకాదశి వేళల్లో తమ గ్రూపు ఆధ్వర్యంలో పారాయణం చేస్తున్నామని నిర్వాహకుడు గర్నెపెల్లి సుధాకర్ వెల్లడించారు.

తమ గ్రూపు ప్రారంభించిన 8 నెలల్లోనే వరంగల్ నగరంలోని అన్ని దేవాలయాల్లో పారాయణం చేసిన మాకు రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో సైతం పారాయణం చేసే సువర్ణ అవకాశం దక్కడం తమ సభ్యులందరి అదృష్టంగా భావిస్తున్నామని సుధాకర్ స్పష్టం చేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పద్మశాలి సంఘం వార్షికోత్సవం

## నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**






ఆర్థికంగా పరస్పరం సహకరించుకోవడానికి పరపతి సంఘాలు ఎంతో ఉపయోగపడతాయని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అభివృద్ధి కొరకు సంఘ కార్యవర్గంతో పాటు సభ్యులందరూ సహకరించుకోవాలని కోరారు. ఆదివారం రోజున రంగసాయిపేటలోని కాంక్ష కన్వెన్షన్ హాల్ నందు పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం 24వ వార్షికోత్సవం, 12వ మహాసభ సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది. ఈ వార్షికోత్సవ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించడం అయినది. అనంతరం పరపతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

నూతనంగా రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికైన గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 2001 సంవత్సరంలో రంగసాయిపేట, శంభునిపేటలో ఉన్న పద్మశాలీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆనాడు ఉన్న పెద్దలు కీ.శే. బిట్ల వెంకటయ్య, కీ.శే. కేదాసి ఉప్పలయ్య, కీ.శే. చింతల రాజయ్య, ఆడేపు వెంకటస్వామి లు ఈ పరపతి సంఘాన్ని స్థాపించారని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీతో పాటు సభ్యులందరిపై ఉందని అన్నారు. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం, రంగసాయిపేట, శంభునీపేట నూతన కార్యవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆడెపు వెంకటస్వామి, అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కోశాధికారిగా దేవులపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా గుండు శ్రీరంగం, పసుపునుటి కోటేశ్వర్, సహాయ కార్యదర్శులుగా కోమాకుల పూర్ణకుమార్, దేవులపల్లి సత్యనారాయణ, వలుపదాసు రాజశేఖర్, వనం వేణు, అనుమాండ్ల ఉపేందర్, పలుపదాసు కృష్ణ, గుండు మోహన్, దేవులపల్లి శ్రీనాథ్, ఆర్గనైజర్లుగా చిమ్మని చంద్రమౌళి, దేవులపల్లి రవీందర్, కందగట్ల శ్రీరాములు, చిమ్మని పెద్దిరాజు, సహాయ కోశాధికారులుగా అనుమాండ్ల రమేష్, బూర రవీందర్, గుండు సురేష్, కార్యవర్గ సభ్యులుగా గుండు సదానందం, గుండు సత్యనారాయణ, పరికిపండ్ల రమేష్, పరిమళ గౌరమ్మ, బలబద్ర నిర్మల, దేవులపల్లి శ్రీకాంత్, కూరపాటి సమ్మయ్య, వనం నరసయ్య, కందగట్ల రాజ్ కుమార్, వనం శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల అధికారులుగా పసుపునుటి కోటేశ్వర్, దేవులపల్లి దయాకర్ లు వ్యవహరించినారు.

# చిరుమర్రి గ్రామంలో సిపిఎం మహాధర్నా

**ముదిగొండ.నీలగిరి వార్త. సెప్టెంబర్ 1:**

కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ చిరుమర్రి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా సెక్రటరీ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బండి రమేష్, రాష్ట్ర ఐద్వా సభ్యురాలు కామ్రేడ్ బండి పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రతి అర్హత కలిగిన పేదవాడికి చేరాలని, పార్టీ వాళ్లకే పరిమితం చేయరాదని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో సిపిఎం జిల్లా, మండల, గ్రామ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ సమస్యలపై సిపిఎం గ్రామ సెక్రెటరీ కి వినతిపత్రం అందజేశారు.




# శ్వేతార్కలో వైభవోపేతంగా జేష్ట అష్టమి పూజలు

## 6 ఫీట్ల ఎత్తుతో జేష్ఠాదేవి అమ్మవారు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ గణపతిగా బాసులతో ఉన్న కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు గణపతి నవరాత్రోత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా 16 రోజులపాటు నిర్వహిస్తున్నటువంటి ఈ వేడుకల్లో నేడు జేష్ఠాష్టమి పురస్కరించుకొని దేవాలయంలో తెలంగాణలో ఎక్కడ నటువంటి రీతుగా 300 కిలోల పైగా పసుపుతో 6 ఫీట్ల ఎత్తుతో జేష్ఠ దేవి అమ్మవారిని తయారు చేయడం జరిగింది చులుతా ఉదయం ఐదు గంటలకు గోపూజ గణపతి పూజ నిర్వహించి ఆ యొక్క పసుపుని పూజ చేసుకొని అనంతరం అమ్మవారిని తయారు చేయడం జరిగింది పగలు 11 గంటలకు 6 ఫీట్లతో ఉన్నటువంటి జేష్ఠ అమ్మవారికి విశేష పూజలు అష్టకాలు కథాశ్రవణం మహా మంగళ హారతి భజన కార్యక్రమాలతో విశేష భక్తజన కులాహలంతో వైభవోభితంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు సుదూర ప్రాంతాల నుండి కరీంనగర్ జగిత్యాల మంతిని మంచిర్యాల కేశపట్నం హుజురాబాద్ జనగాం హైదరాబాద్ అదిలాబాద్ చెన్నూర్ బాసర తదితరు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఈ యొక్క జేష్ఠ అమ్మవారిని దర్శించుకున్నారు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ మరియు బ్రహ్మశ్రీ కులకర్ణి మహేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు కథశ్రవణం హారతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సుజాత సులోచన రమాదేవి సాయి కుమారి విజయకోటి రజిత సునీత రాధమ్మ ఉమాదేవి ఉమారాణి కల్పన అరుణ కవిత సరోజన స్వరూప్ చంద్ భాస్కర్ సదానందం బిట్ల వెంకటేశ్వర్లు చింతల బాబు వెంకట సాయి తేజ పాక పవన్ మహేష్ రెడ్డి సాత్విక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నపూర్ణ భవన్ లో విశేష అన్నదానాన్ని నిర్వహించడం జరిగింది

రేపు దేవాలయంలో లక్ష గాజుల పూజ ఉందని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.



# వరంగల్ గురుకుల మహిళా డిగ్రీ కాలేజ్

**ప్రిన్సిపాల్ పై కళాశాల భవన యజమాని మల్టీ జోనర్ అధికారికి ఫిర్యాదు.**

**గత కొద్ది కాలంగా కాలేజీ ప్రిన్సిపాల్ కాలేజీని తరలిస్తామంటూ వేధింపులు.**

**వేధింపులు తట్టుకోలేక జిల్లా కలెక్టర్ , జోనల్ ఆఫీసర్ కి సెక్రటరీకి ఫిర్యాదు.**

**యజమానికి బిల్లు వస్తే 5% తప్పకుండా ప్రిన్సిపాల్ కి ఇవ్వాలి అని ఆంక్షలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**






వరంగల్ నగరంలోని మహిళ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై సోమవారం భవన యజమాని కొల్లూరి యోగానంద్ విలేకరుల ఏర్పాటు చేసి సమావేశంలో ప్రిన్సిపాల్ రాధిక రెడ్డి పై ఆరోపణలు చేశారు. గత కొంత కాలం నుండి కాలేజీ ప్రిన్సిపాల్ రాధికా రెడ్డి సిబ్బంది భవన యజమానికి ఫోన్ చేస్తూ సౌకర్యాలు పూర్తిగా లేవని సౌకర్యాలు కల్పించాలని మరమ్మత్తులు చేపట్టాలని భవన యజమానిపై ఒత్తిడి తీసుకొస్తూ లేని పక్షంలో కళాశాలను ఈ ప్రాంతం నుంచి తరలిస్తామంటూ ప్రచారం చేస్తూ భవన యజమానిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని యజమాని ఆరోపించారు. చేసేది ఏమీ లేక అగ్రిమెంట్లో లేని సౌకర్యాలు కూడా కల్పించడానికి లక్షల రూపాయలు వెచ్చించి సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చుపెట్టి సౌకర్యాలు కల్పించామని అయినప్పటికీ కూడా బిల్లుల విషయంలో బిల్లు వచ్చిన ప్రతిసారి బిల్లుల ఉన్న అమౌంట్ మీద ఐదు పర్సెంట్ తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తే ఆ డబ్బులు చెల్లిస్తున్నానని అయినప్పటి కూడా కళాశాల తరలిస్తూ మంటూ ప్రిన్సిపల్ వ్యక్తిగత కక్ష తో ఇబ్బందులు గురి చేస్తున్నారని సమావేశంలో తెలిపారు. ఇబ్బందులు తట్టుకోలేక గత నెల 25న వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని. 26 న హైదరాబాద్ సెక్రటరీకి జోనల్ ఆఫీసర్ కి కూడా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇవే కాక ప్రిన్సిపాల్ కళాశాలలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది నియామకలలో అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకొని ప్రిన్సిపాల్ నుంచి కాపాడాలని సమావేశంలో వేడుకున్నారు.

# వేములవాడ పట్టణంలో రెండు ఫర్టిలైజర్ దుకాణాలకు వచ్చిన యూరియా

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





పోలీస్ బందోబస్తు నడుమ కొనసాగుతున్న యూరియా పంపిణీ వేములవాడ మండలంలోని పలు గ్రామాల నుంచి యూరియా కోసం తరలివచ్చి క్యూ కట్టిన రైతులు పోలీస్ బందోబస్తు నడుమ కొనసాగుతున్న యూరియా పంపిణీ జరిగింది వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న రైతులు యూరియా కోసం ఉదయం 6 గంటల నుంచి వచ్చి సాయంత్రం అవుతున్న ఒక బస్తా కూడా దొరకలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు పంట ఏసిన నాటి నుండి ఇప్పటివరకు యూరియా దొరకడం లేదని ప్రతినిత్యం తిరుగుతూ పోతున్నామని ఆవేదన చెందుతున్న రైతులు తక్షణమే అధికారులు వచ్చి రైతులకు సరిపడా యూరియా ఇచ్చేవరకు నిరసన వ్యక్తం చేస్తామని వెల్లడిస్తున్న రైతులు ఇప్పటికి ఐనా సంబంధిత అధికారులు ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చుడండి అంటూ రైతులు బాధతో వ్యక్తం చేశారు

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనమకొండలోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి యోగాసన పోటీలు 2025 ఈ పోటీలలో కరీమాబాద్ కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు టి పవన్ కుమార్ మొదటి స్థానం మరియు సంజయ్ భరద్వాజ మూడవ స్థానం సాధించి నిర్మల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ దాసు సతీష్ మూర్తి తెలిపారు పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులను అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా పథకాలు సాధించాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని విద్యార్థినీ విద్యార్థులు యోగా కోచ్ రవితేజ పాల్గొన్నారు.



# గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు, 20వ డివిజన్ కాశీబుగ్గ ముదిరాజ్ వీధిలో, గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రెండు క్వింటాళ్ల బియ్యంతో సుమారు 1200 మందికి అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాశీబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి, కోశాధికారి మండల శ్రీరాములు, సలహాదారుడు గోనె జగదీశ్వర్, వరంగల్ ముదిరాజ్ అర్బన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి ముదిరాజ్ లు విచ్చేసి అన్న ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కాశీబుగ్గ ముదిరాజ్ కమిటీ అధ్యక్షుడు బిల్ల శివశంకర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కూరకుల చంద్రశేఖర్ ముదిరాజ్ , కార్యదర్శి కొడారి నవీన్ ముదిరాజ్, ఆర్గనైజర్ వన్నాల రాజు, అలాగే వలుపదాసు గోపి, బయ్య సమ్మయ్య, ప్రకాష్ రెడ్డి, ఏనుమాముల మార్కెట్ దాడువాయి యూనియన్ మాజీ అధ్యక్షుడు కందికొండ రాజేందర్, బయ్య మనోహర్, స్థానికులు వెనిశెట్టి సురేష్, గికిరు కిరణ్, క్యాతం రవి, ఆడెపు రమేష్, వన్నాల శ్యామ్, వేముల నాగరాజు, కేశబోయిన పవన్, కల్యాణ్, సాయి, చింటు, రంగయ్య, సంతోష్ లతో పాటు, స్థానిక యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిలివేరు రాజు, రాజేష్, గుజ్జుల రాకేష్ రెడ్డి, వినయ్ కుమార్ గౌడ్, సంపత్ యాదవ్, నేటిధాత్రి పత్రిక వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ గంగరాజు, బయ్య రాజు, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గణపతి యూత్ అసోసియేషన్ సంఘ సభ్యులు ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించి, సంప్రదాయాన్ని, సామాజిక నిబద్ధతను చాటారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గణపతి యూత్ అసోసియేషన్, అలాగే ముదిరాజ్ యూత్ ధన్యవాదాలు తెలిపింది.



# ఆలయ ఈఓ రమాదేవిని మర్యాద పూర్వకంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానికి నూతనంగా వచ్చిన ఈవో రమాదేవి ని మర్యాద పూర్వకంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఆలయ అభివృద్ధి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన యువత భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సందర్భంలో చర్చలు జరిపారు ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు

వేములవాడ ఆలయం కేవలం తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవాలయం మాత్రమే కాకుండా సాంస్కృతిక ఆధ్యాత్మిక పునాది ఇక్కడి అభివృద్ధి కోసం యువత ఎల్లప్పుడూ ముందుంటుంది వేములవాడ పట్టణం అభివృద్ధి చెందటానికి ఆలయ పర్యాటక అభివృద్ధి చాలా కీలకం ఈ దిశగా యూత్ కాంగ్రెస్ నుండి పూర్తి సహకారం అందిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడగాని వెంకటేష్ వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు నాగ మురళి లౌద్య శేఖర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్ టౌన్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, వేములవాడ రూరల్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్ అర్బన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి అర్బన్ కో-కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్ రూరల్ కో-కోఆర్డినేటర్ సామల రజినీకాంత్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు సందెల శశి కుమార్ నక్క సాయి అక్కి సునీల్ షాహిద్ పాషా ఇర్ఫాన్ మల్లారం రాజేందర్ మ్యాదరీ జాన్ తదితరులు పాల్గొని ఆలయ అభివృద్ధి పట్ల తమ భక్తి కట్టుబాటును వ్యక్తం చేశారు.

# పల్వంచ బ్రిడ్జి కి త్వరగా మరమ్మతులు చేయాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వలన కామారెడ్డి నుంచి సిరిసిల్ల వెళ్లే బ్రిడ్జి పై నుంచి అధిక వరద వెళ్ళి బ్రిడ్జి చెడిపోయి రాకపోకలు ఆగిపోయినందున ఈ బ్రిడ్జిని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలిక రోడ్డు నుండి రాకపోకలు ప్రారంభించేలా త్వరగా మరమ్మతులు పనులు పూర్తి చేయాలనీ, తదుపరి రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో అధిక వర్ష సూచన ఉన్నది కావున ఇట్టి రోడ్డుకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ను ఆదేశించారు. తదుపరి పల్వంచ గ్రామంలో సానిటేషన్ ను పరిశీలించి ఎక్కడ అపరిశుభ్ర పరిస్థితులు



లేకుండా పగడ్బాందిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగింది మరియు వాటికి సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరుకు సంబంధించి బిల్లులు త్వరగా పంపాలని తహసీల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి అధిక వర్షం పడే అవకాశం ఉన్నందున సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ తాసిల్దార్ ని ఆదేశించినారు. ఏదైనా అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని ప్రజలకు సూచించినారు. అలాగే అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి వంట గదిని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రంగా వండి వేడి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ చిన్నారులను ఎత్తుకొని ముద్దుచేశారు.

# రైతులపై కపటప్రేమను మానుకోండి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా రైతుల పక్షపాతిగా ఉంటుంది

### సంగ స్వామి జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్

బీజేపీపై మాట్లాడే లేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు సాక్షాత్తు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చెప్పిన మాట కేంద్ర%శీ% లో నరేంద్ర మోడీ ప్రభుత్వం తప్పిదం వల్లే యూరియా కొరత ఏర్పడిందని చెప్తుంటే బారాస నాయకులకు కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ పార్టీ పక్షాన గెలిచిన శాసనసభ్యుడు రమేష్ బాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేసి విదేశాలలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఈ ప్రాంత వెనుకబాటుకు కారణమైన సంగతి మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీ కేసీఆర్ ది కాదా అన్నారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి 18 మాసాలలో ఈ ప్రాంత అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంటే మింగుడు పడని మీరు యూరియాను అడ్డంపెట్టుకొని రైతులపేరిట రాజకీయ పబ్బం గడపడం మానుకోండి మండిపడ్డారు..

మీ ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసిన ఆరోజు లైన్లో నిలబడి రైతులు గుండెపోటుతో చనిపోయిన రైతులను పట్టించుకొని మీరా రైతుల గురించి మాట్లాడేదని అన్నారు ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ అభివృద్ధి చేస్తూ మర్రిపల్లి కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ లచ్చంపేట చెరువు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తుంటే ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు బర్రెల గొర్రెల కాళేశ్వరం లో లిక్కర్ పైన ఈ కార్ రేస్ వంటి స్కాం లతో మొత్తం రాష్ట్రాన్ని దోచుకొని రాష్ట్ర ఖజానా మొత్తం ఇతర రాష్ట్రాల్లో చెక్కుల రూపంలో పంచిన కాదా అని ప్రశ్నించారు మీరు రానున్న ఎన్నికల్లో మీ పార్టీ పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమన్నారు వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పుకొచ్చారు ఇప్పటికైనా రైతులను రెచ్చగొట్టడ%శీ% మానుకోవాలని కోరారు వారి వెంట రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం డైరెక్టర్ మానుపాటి పర్శరాములు మాజీ ఉపసర్పంచ్ అక్కేనపెల్లి నరేశ్ తదితరులు ఉన్నారు.



# మరో పోరాటం అనివార్యం - బాల్క సుమన్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో సోమవారం భారత్ రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమాన్ని ప్రారంబించారు. పట్టణంలోని పాత బస్టాండ్ కేంద్రంగా అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమం కోసం రెండు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలో సమస్యల మొదలు రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న సమస్యల పై బాల్క సుమన్ మొదటి ఫిర్యాదు నమోదు చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ కేసీఆర్ పాలన ప్రజ ప్రభుత్వం అని రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, ఆసరా పెన్షన్లు, కంటి వెలుగు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, 24 గంటల విద్యుతు, కెసిఆర్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ మించిన ఎమర్జెన్సీ రోజులు వచ్చాయి అని ప్రజలు అల్లాడుతున్న పట్టించుకున్న పాలకుడు ప్రజాప్రతినిధులు లేరని అన్నారు. బీ.ఆర్.ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు చెప్పుకోవడం అత్యంత హాస్యాస్పదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్, రాజా రమేష్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, అబ్బాస్, వేణుగోపాల్ రెడ్డి, బడికెల సంపత్, అశోక్, సాగర్, ముస్తఫా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# భూదాన్ భూములపై ఈడీ దర్యాప్తు ముమ్మరం

## 4.80 కోట్లు విలువైన ఆస్తులను జప్తు

హైదరాబాద్,సెప్టెంబర్ 1నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. అందులోభాగంగా మహమ్మద్ మునావర్ ఖాన్, అతడి భార్య ఫైకా తహాఖాన్‌కు సంబంధించిన రూ. 4.80 కోట్లు- విలువైన ఆస్తులను ఈడీ సోమవారం జప్తు చేసింది. బంజారాహిల్స్, శంషాబాద్, టోలిచౌక్‌లో ఉన్న వీరి ఆస్తులను జప్తు చేసింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు- గుర్తించింది.

అలాగే మహమ్మద్ మునావర్ ఖాన్‌తోపాటు- అతడిని సహకరించిన.. ప్రభుత్వ అధికారులపై సైతం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. నాగారవం సర్వే నెంబర్ 181లో భూదాన్ భూమిని ఖాదర్ ఉనిస్సా రెవిన్యూ రికార్డులు మార్చినట్లు- ఇప్పటికే గుర్తించారు. ఈ రెవెన్యూ రికార్డులు మార్చిన భూమిని మోసపూరితంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విక్రయించినట్లు- ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. ఇక మనీలాండరింగ్ కింద వీరిపై ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు- సమాచారం. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు- వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ఎ÷-లాట్లు-గా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు-.. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో భూదాన్ భూమి వ్యవహారంలోనే గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అమయ్ కుమార్‌కు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేసి పలుమార్లు విచారించింది. అలాగే అప్పటి ఎమ్మెల్యేలకు సైతం నోటీ-సులు ఇచ్చి వారిని కూడా ఈడీ విచారించింది. భూదాన్ భూముల్లో ఎవరెవరైతే ఎ÷-లాట్లు- కొనుగోలు చేశారో.. వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు విక్రయించారో, వారిపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. అందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో పాతబస్తీలో ముమ్మర సోదాలు నిర్వహించారు. ప్రధానంగా పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫాన్ నివాసాల్లో సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ కేసులో ఖదీర్ ఉన్నీసా పాత్ర చాలా కీలకమని గుర్తించినట్లు- తెలుస్తోంది. ఖదీర్ ఉన్నీసా తండ్రి ఈ 50 ఎకరాల భూమిని గతంలో భూదాన్ బోర్డుకు దానంగా ఇచ్చారు. 2021లో ఈ ఖదీర్ ఉన్నీసా తన తండ్రికి వారసురాలు తానే అంటూ వచ్చి 50 ఎకరాలు తనకు బదిలీ చేయాలంటూ అర్జీ పెట్టుకుంది. ఆ వెంటనే ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నీసా పేరు మీద రిజిస్ట్రర్ చేశారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్‌గా అమయ్ కుమార్‌తో పాటు- కిందస్థాయి సిబ్బంది కూడా హడావుడిగా.. ఎలాంటి విచారణ జరుపకుండా ఈ 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నిసా పేరు మీద బదిలీ చేశారు.

# నాకు న్యాయం చేయాలి

### - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చక్రం,, ప్రధాన కార్యదర్శి గవ్వల శ్రీనివాస్ చారి, సంఘ సభ్యుడు శ్రీధర్ పై జిల్లా కలెక్టరేట్%శ్రీ% కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి.

కామారెడ్డి పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు చక్రం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగర వేశారు, మధ్యాహ్నం 12 గంటల సమయానికి జాతీయ జెండా పోలు మధ్యలోకి రావడంతో వెంటనే నేను మున్సిపల్ కమిషనర్ కు చెప్పడంతో కమిషనర్ వెంటనే వారి సిబ్బంది పంపి మళ్లీ యధావిధిగా పైకి కట్టించారని ఇట్టి విషయం పైన పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కి ఫిర్యాదు చేయడం జరిగిందనీ, మా స్వర్ణకార సంఘం వాట్సప్ గ్రూపులో చాటింగ్ చేసిన ముగ్గురిపై చట్టరిస్తే చర్యలు తీసుకోవాలని 200 మంది ఉన్న గ్రూపులో నన్ను అవమానించడం జరిగిందని తెలిపారు. జాతీయ పథకాన్ని అవమానపరిచిన వారి పైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని దాసోజు బొట్టు శ్రీనివాసాచారి కోరారు.

# పాడేరు గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతోంది....?

### బాలికలు బయటికి వెళ్తున్న పాఠశాల యజమాన్యం పట్టించు కోథా...?

### ఆదివారం ఉదయం ఓ విద్యార్థి చెప్పాపెట్టకుండా వెళ్లి గాయాలతో రావడం వెనక ఆంతర్యం ఏమిటి

### ఆలస్యంగా వెలుగు చూసిన వైనం...?

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

పాడేరు జిల్లా కేంద్రం, ఐటిడిఎ, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న గురుకుల బాలికల పాఠశాలలోఅసలు ఏం జరుగుతుంది...? బాలికలు పాఠశాల యజమాన్యం అనుమతి లేకుండా బయటికి వెళ్తున్న పాఠశాల యజమాని పట్టించు కోరా...? ఆదివారం ఉదయం ఓ విద్యార్థిని ఎవరికి చెప్పాపెట్టకుండా బయటికి వెళ్లి సాయంత్రం గాయాలతో రావడం ఏంటి....? అసలు ఆ విద్యార్థిని ఎవరితో వెళ్ళి అలా గాయాలతో వచ్చింది...?విచారించాల్సింది పోయి అఘా మేఘాలుగా తల్లిదండ్రులకు చావుకబురు చల్లగా చెప్పినట్లు కబురు పంపి వారితో వాగ్వివాదం చేయడం ఏంటి...? ఆ నోట ఈ నోట ఇలా ఆలస్యంగా వెలుగు చూసినా వైనం...? ఇది కాగా గతంలో కూడా అనేక సంఘటనలు ఇదే బాలికల పాఠశాలలో ఇటువంటి ఘటనలు జరిగిన కనీసం పాఠశాల యజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా ఉండడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. పక్కన ఉన్న ఏకలవ్య పాఠశాలలో ఇటువంటి ఘటనల చోటుచేసుకున్న నేపధ్యంలో అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుని జైలు పాలు చేశారు అది మరవక ముందు ఆటువంటి ఘటన లాంటిదే ఇది కూడా ఎందుకు కాకపోకూడదు....? ఈ విషయం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దృష్టిలో పెట్టినా స్పందించక పోవడం కూడా బాదకమే అంటే గిరిజన పిల్లలు తెలిసి తెలియక ఏమైనా తప్పు చేస్తే ఇలానే వదిలేస్తారా...? అనేది ప్రశ్న...? ఇప్పటికైనా స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# చంద్రగ్రహణం సందర్భంగా రాజన్న ఆలయం మూసివేత

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో రాజన్న ఆలయం లో ఈనెల తేదీ 07 సెప్టెంబర్ ఆదివారం నాడు సంభవించనున్న చంద్రగ్రహణం నేపథ్యంలో ఉదయం 11:25 గంటల వరకు మాత్రమే ఆలయ సేవలు నిర్వహించ బడతాయని ఆలయ అధికారులు తెలిపారు అనంతరం శ్రీస్వామివారి ఆలయం మరియు అనుబంధ ఆలయాలు తాత్కాలికంగా మూసివేయబడతాయి చంద్రగ్రహణం అనంతరం తేది 08-09-2025 (సోమవారం) ఉదయం 3:45 గంటల నుండి సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టబడుతుంది తదుపరి మంగళవాయిద్యాల నడుమ సుప్రభాతం ప్రాతఃకాల పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం ఆలయం తిరిగి తెరచబడుతుంది ఆ తరువాత అన్ని నిత్యపూజా కైంకర్యాలు యథావిధిగా జరుగుతాయని ఆలయ నిర్వాహణాధికారి తెలిపారు భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ దర్శన కార్యక్రమాలను తగినవిధంగా ప్లాన్ చేసుకోవాలని కోరారు ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు.



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము
వేములవాడ - 505 302, రాజన్న సిరిసిల్ల జిల్లా - తెలంగాణ రాష్ట్రం.

ఆర్.సి.నం.డి/ 876/2025 తేది.31/08/2025

ప్రెస్ నోట్

తేది.07/09/2025 ఆదివారం రోజున చంద్రగ్రహణం సంభవించుచున్నందున ఉదయము గం11 -2 5 ని.ల వరకు జరిగే సేవలు జరిపి శ్రీ స్వామి వారి ఆలయము మరియు అనుబంధ ఆలయములు మూసివేయబడును.

తిరిగి తేది08/09/2025 సోమవారము రోజున గ్రహణ మోక్షకాలము (గహణం విడిచిన తర్వాత) ఉదయము గం.3 -4 5 ని. ల తర్వాత సంప్రోక్షణ జరిపిన తదుపరి మంగళ వాయిద్యములు, సుప్రభాతము అనంతరము ప్రాతఃకాల పూజ జరిపి భక్తుల దర్శనము నిత్య విధులు యదావిధిగా నిర్వహించబడును.

కావున, ఇట్టి విషయము భక్తులకు తెలియపరుచనైనది.

సం/-
కార్యనిర్వహణాధికారి.

//అధికారి అనుమతితో//
సహాయ కార్యనిర్వహణాధికారి

1)ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింటు మీడియా. వారికి
పి.ఆర్.ఓ.విభాగం వారి ద్వారా .

# పట్టణంలోని పలు వినాయకుల వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం

### మాజీ సర్పంచ్ పొలాస నరేందర్

### మాజీ ఉపసర్పంచ్ తూపుకారి సత్తయ్యలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడ టెంపుల్ రోడ్డులోని సూర్య యూత్ అసోసియేషన్ వారు గత 24 ఏండ్ల నుండి నిర్వహిస్తున్న విఘ్నేశ్వరుని వద్ద మాజీ సర్పంచ్ పొలాస నరేందర్ మాజీ ఉప సర్పంచ్ తూపుకారి సత్తయ్యలు పూజలు నిర్వహించారు పూజల అనంతరం మాజీ సర్పంచ్ నరేందర్ ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు భక్తులకు ఏర్పాటు చేశారు అలాగే రాంమందిర్ వీధిలో మోచి వీధిలో శివసేన నగర్లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుల వద్ద కూడ పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో నరేందర్ పాల్గొన్నారు భక్తులకు అన్న దానాన్ని ఏర్పాటు చేసిన దాతలు ఎర్రోజు ఆంజనేయులు లావణ్య దంపతులను నిర్వాహకులను అభినందించి శాలువాతో నరేందర్ సన్మానించారు పట్టణ ప్రజలంధరకు ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలను సిరి సంపదలను పాడి పంటలను సమృద్ధిగా అందించాలని, ఏలాంటి శుభకార్యక్రమాలు ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులు ఘనంగా ఆనందంగా జరుపుకోవాలని నిమజ్జనం కార్యక్రమం కూడ దిగ్విజయంగా జరుపుకోవాలని నరేందర్ వేడుకున్నారు

# జెడ్పీ హైస్కూల్ కు వేరే మార్గం ద్వారా రోడ్డు సౌకర్యం కల్పించాలి

**దేవరాపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి**

మండలం కలిగోట్ల పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులకు ఉపాద్యాలకు వేరె మార్గం ద్వారం రోడ్డు సౌకర్యం కల్పించాలని సోమవారం దేవరాపల్లి యంపిడిఒ కార్యాలయంలో జరుగుతున్న స్పందనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పిర్యాదు చేసారు అనంతరం వీలేకర్లుతో మాట్లాడారు,కలిగోట్ల జెడ్పీ హైస్కూల్ కు రోజు విద్యార్ధిని విద్యార్థులుతో పాటు ఉపాద్యాయులు శ్మశాన వాటికలో నుండె బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించ వలసిన దుస్థితి ఎర్పడిందన్నారు, బహుశా రాష్ట్రలోనే ఇటువంటి పరిస్థితి మరి ఎక్కడ ఉండదని తెలిపారు

పిల్లలు రోజు వేసె ప్రతి అడుగు భయంతో నిండి ఉంటుందని అన్నారు జెడ్పీ హైస్కూల్ సువిశాల మైన వాతావరణంలో ఎర్పాటు చేసారని తెలిపారు కానీ ఇక్కడ చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులు మనసుల్లో భయం ఆందోళన నిండి ఉంటున్నాయని తెలిపారు ఉదయం పాఠశాలకు వెళ్లే టప్పుడు అంత భయం భయం ఉండక పోయిన సాయంత్రం తిరిగి వస్తున్నప్పుడు శ్మశాన వాటికలో నుండి రావాలంటే భయ భ్రాంతులకు గురి కావలసి వస్తుందని తెలిపారు చీకటి పడితే చుట్టూ ఎవరూ కనిపించక పోవడం ఒక్కోక్కసారి పక్షులు ఎగరిన శబ్దం విని పించినా గుండె గట్టిగా పట్టుకుని రావలసి వస్తుందని తెలిపారు పిల్లలు అందరు ఒకే సారి గట్టిగా చేతులు పట్టుకుని వేగంగా నడుసుకుంటు వస్తున్నారని తెలిపారు.ఎవరైనా పెద్దవాళ్లు తోడుగా వస్తేనే ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు,తల్లి దండ్రులు కూడా తమ పిల్లల దుస్థితిని చూసి తీవ్ర ఆవేదన చేందుతున్నారని అన్నారు పిల్లలు చదువు కోవడానికి వెళ్ళే పసి హ్రుదయాలు భయ పడకూడ దన్నారు.వారు ఆనందంగా పాఠశాలకు వెళ్తే వారి ఆనందమే సమాజ శ్రేయస్సు అని తెలిపారు కానీ ఇక్కడ పరిస్థితి



దానికి విరుద్ధంగా ఉందన్నారు ఈ గ్రామంలో ఎంతో మంది మేదావులకు ఉన్నత రాజకీయాలకు పేరు గాంచిన గ్రామమని ఇటువంటి గ్రామంలో విద్యా వెలుగులు ఉన్నత విజ్ఞానాన్ని నింపె పాఠశాలకు రహదారి సౌకర్యం కల్పించక పోవడం సభ్య సమాజానికి క్షేమాపన చేప్పు కోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు ఉన్న తాధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని విద్యార్థిని విద్యార్థులు ఉపాద్యాయులు రాక పోకలు వేరే మార్గాన్ని ఎర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి పిల్లల్లో భయందోళన పోగోట్టి వారి మనస్సులో అనందోత్సోవాలను నింపాలని అపిర్యాదులో వెంకన్న పేర్కోన్నారు.

# నందవరం మండలంలో ఉన్న రైన్బో పాఠశాలను సిజ్ చేయాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘం నాయకులు

**నందవరం నీలిగిరి వార్త (1 సెప్టెంబర్)**





ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది,బీసీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పగడాల ఆనంద్ బాబు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నందవరం మండలంలో ఉన్నటువంటి రైన్బో పాఠశాలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతున్నారు అని పాఠశాల మీద నుండి హై పవర్ మెయిన్ విద్యుత్ తీగలు వెళ్లడం జరిగింది పాఠశాల రేకుల షెడ్లలో నడపడం వలన ఆ రేకుల షెడ్లకు విద్యుత్ తీగల కు రెండు అడుగుల దూరం మాత్రమే ఉండడం జరుగుతుంది భారీ వర్షాలు వచ్చాయంటే పాఠశాల మొత్తానికి షాక్ తగిలే ప్రమాదం ఉంది ఆవేదన వ్యక్తం చేశారు మరియు ఇరుకిరుకు గదులలో విద్యార్థులను కూర్చోబెట్టడం జరుగుతుంది అన్ని పాఠశాలలో ఫ్యాన్లు వేయకపోవడం మరుగుదొడ్ల విషయాల్లో 400కు పైగా విద్యార్థులు ఉంటే వారికీ సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం జరుగుతుందని ఇవే కాకుండా పాఠశాల బస్సులకు, వ్యాన్లకు సంబంధించి పరిమితికి మించి విద్యార్థులను ఒక పశువుల లాగా ఎక్కించుకోవడం జరుగుతుంది. గత సంవత్సరం నుండి ఇదే విధంగానే మండల విద్యాధికారులకు చెబుతూ ఉన్న వారు మాత్రం నోటీసులకే పరిమితం కావడం ఆశ్చర్యకరమైనటువంటి విషయం. విద్యార్థుల తల్లిదండ్రులను దగ్గర వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రెయిన్బో పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల జీవితాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

# పెన్షన్ విధానం మొదలుపెట్టింది ఎన్టీఆర్ కూటమి ప్రభుత్వంలో పెన్షన్ దారులు ఆనందం, దారేలా సర్పంచ్ పాండురంగస్వామి

**మంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

పెన్షన్ పథకం ప్రవేశపెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది ఎన్టీఆర్ అని దారిల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.మండలంలోని దారేలా పంచాయతీ వ్యాప్తంగా పెన్షన్ దారులకు టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ విధానం మొదలుపెట్టింది తెలుగుదేశం పార్టీ, ఎన్టీరామారావు అని నేడు కూటమి ప్రభుత్వంలో పెంచందారులు ఆనందంగా ఉన్నారని పెన్షన్ దారుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఒకటో తారీకు కెల్లా పెన్షన్ ఇచ్చే విధంగా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని కూటమి ప్రభుత్వం రావడంతో పెన్షన్ దారులకే కాకుండా మారుమూల గ్రామాలు అభివృద్ధి సంక్షేమం అన్ని పరుగులు పెట్టిస్తుందని పాండురంగస్వామి అన్నారు.



# పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

డుంబ్రిగూడ మండల గుం ట సీమ పిఎసిఎస్ బ్యాంక్ నూతన చైర్మన్గా పాంగి. సుబ్బారావు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవేరి. దో న్ను దొర సమక్షంలో సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దోన్నదొర మాట్లాడుతూ పదవులు ముఖ్యం కాదు ప్రజాసేవ కి అంకితభావంతో పనిచేయాలని నూతన చైర్మన్కు ఆయన సూచించారు. అలాగే మండలంలో గల వ్యవసాయ రైతులకు అన్ని విధాలుగా రుణాలు ద్వారా ఆదుకొని రైతుల ఆర్థిక పురోగతికి తోడ్పాటు నివ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కే సుబ్బారావు, మాజీ అధ్యక్షులు టి సుబ్బారావు, అరకు పార్లమెంట్ టిఎన్టియు ప్రధాన కార్యదర్శి ఏం స్వామి, మండలం మహిళా అధ్యక్షురాలు సాగరి లావణ్య, పోతంగి పంచాయితీ కార్యదర్శి ఎం భీమరాజు, బ్యాంక్ డైరెక్టర్లు గంగాధర్, టిడిపి నాయకులు రవి గంగాధర్ పాల్గొన్నారు.



# కటిక పేదరికాన్ని జయించిన పల్లె కుర్రోడు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏపీ డీఎస్సీ 2025 లో స్థానిక కండేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కేటగిరికి చెందిన నిరుపేద అయినటువంటి బిరుదుకోట దేవుళ్ళు బి లక్ష్మి కుమారుడు నాగార్జున ఎస్జీటీలో 30వ ర్యాంకు సాధించాడు . చిన్నప్పుడే తల్లి మరణం తర్వాత తండ్రి కూలి పని చేస్తూ చదివించాడు కళ్ళముందే కటిక పేదరికాన్ని తండ్రి కష్టాన్ని చూసిన నాగార్జున ఎప్పటికైనా జీవితంలో స్థిరపడి కుటుంబాన్ని పోషించాలని దృఢమైన సంకల్పంతో 10వ తరగతి స్కూల్ ఫస్ట్ సాధించడంతో పాటు డైట్ కంప్లీట్ చేసి 2025 ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఎస్జీటీ ఎస్సీ కేటగిరి- 2 30వ ర్యాంకుతో టీచర్ ఉద్యోగం సాధించి అనేకమంది యువతకు ప్రేరణగా నిలిచాడు. నాగార్జున ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

# ఎన్టీఆర్ భరోసా ను సద్వినియోగం చేసుకోండి

## టిడిపి అరుకు నియోజకవర్గం ఇన్చార్జి దోన్నుదొర.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవేరి. ధోన్ను దొర చెప్పారు. మండలంలో ని ఆ రమ పంచాయతీ పరిధిలోనున్న పరిఢీ గ్రామంలో స్థానిక టిడిపి మండల అధ్యక్షుడు కే ఆనందరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెన్షన్ దారులకు సక్రమంగా పెన్షన్ అందుతుందా... లేదా... అన్న దానిపై వారితో కులం కుశంగా మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క వయోవృద్ధుడికి, వితంతువుకి వికలాంగులకు పేన్షన్ అందుతుందని, ప్రతిపక్షలు చేస్తున్న ఆరోపణలను విడనాడాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వంలోని అనేకమంది అనర్హులు కూడా పెన్షన్లు పొందుతున్నట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని, ఈ విషయాన్ని అధిష్టానం దృష్టిలో తీసుకెళ్లడంతో అనర్హులను తొలగించేందుకు అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతుందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికి కూడా నూతన ంగా నాలుగు లక్షల కొత్త పెన్షన్లను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. అలాగే కించమండ పంచాయతీలోని అరకు పార్లమెంట్ కోశాధికారి ఆ పంచాయతీలోని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు టిఎన్టియు ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ కే భాస్కర్ రావు, మండలం మహిళా అధ్యక్షురాలు సాగరి లావణ్య, పోతకి పంచాయితీ కార్యదర్శి ఎం భీమరాజు,మండల కార్యదర్శి కే రవి పాల్గొన్నారు.



# జీపుల జిమ్మిక్కులు గిరిజనులకు ఇక్కట్లు!??

## - ఎన్నో మరెన్నో జీపులు

## అమాయక గిరిజనులకు కట్టబెట్టిన వైనం

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అమాయక గిరిజనుల అమాయకత్వనీ ఆసరాగా తీసుకొని ఎన్నో మరెన్నో జీపులను జిమ్మికులు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టిన చరిత్ర...? మన కొమ్మోజీ కి (జి మాడుగుల వాసికి) ఉందంటే నమ్మశక్యంగలేదా....? అంటే ఉందనే చెప్పాలి. ఇప్పటికే సుమారు 10 నుంచి 15 జీపులు వరకు జిమ్మికులు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టి సొమ్ము చేసుకొన్నారు. రికార్డులు తారుమారు చేయడం మొదలుకొని సాసి మీద నెంబర్లు మార్చడం వరకు దిట్ట ఒక రోజు లోనే తారుమారు చేయగల సత్తా మన కొమ్మోజీ సొంత మనడం నమ్మకం లేదా...? పాడేరు జి మాడుగుల రోడ్డు వైపు తిరిగే ఏ ఒక జీపు ఓనర్ కి చెప్పిన ఇట్టె మన వాడి కోసం చెప్తారు అంటే ఎంత పేరు ప్రఖ్యాతలు పొందరో ఇట్టె అర్థం చేసుకోవాలి. మరో విశేషం ఏమిటంటే పైన పటారం లోన లోటరం అనట్టు మన వాడు తెచ్చిన జీపు సుందరీకరణ చేసి రూ 4 లక్షలు నుండి రూ 5 లక్షలు డిమాండ్ బట్టి కంపెనీ కి కూడా లేని ఖరీదు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టిన సందర్భాలు లేకపోలేదు. అంటే అన్ని వైపుల ఆదాయం సమకూర్చుకుంటున్నాడడానికి నిదర్శనాలు ఎన్నో.

వాస్తవానికి సాసి మార్చడం అవసరం తప్పుకాదు కానీ దానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. ఆ ప్రకారం చేయాలి రవాణా శాఖ అధికారుల అనుమతి తప్పని సరి తీసుకోవాల్సి ఉన్నపటికీ అదేమి చేయకుండానే మన వాడు ఇష్టా రాజ్యాంగ చేయడం అమ్మడం చేస్తున్నాడు. ఇలా అనేక జీపులకు ఇప్పటి వరకు జమ్మిక్కులు చేసిన దాఖలాలు వున్నాయి. ఇతగాడి పై అధికారులు చర్యలు తీసుకొంటరో లేదో వేచిఉండాల్సి ఉంటుంది.




# గిడ్డి ఈశ్వరి నిరసనతో దిగొచ్చిన అధికారులు

## బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామని ఎస్పీ హామీ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతలవీధి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై వినాయక విగ్రహ నిమజ్జన శ్రేణులపై ఆదివారం రాత్రి హుకుంపేట నుండి పాడేరు వైపు వస్తున్న స్కార్పియో ఢీకొట్టిన ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా,తాజాగా కేజీ హెచ్ లో చికిత్స పొందుతున్న వంతాల దాలమ్మా కూడా మృతి చెందారు.ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి బాధిత కుటుంబాలతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ఆమె నిరసనతో అధికారులు దిగొచ్చారు. ఎస్పీ అమిత్ బర్దర్ జాతీయ రహదారిపై బైఠాయించిన గిడ్డి ఈశ్వరి దగ్గరకు వచ్చి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.దీంతో బాధిత కుటుంబాలు గిడ్డి ఈశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలం చాగల్లు గ్రామ అశోక్ నగర్ లో సోమవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు తో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన అందరికీ ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్సాహంగా గణపతి శోభాయాత్ర!!

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రము ముంచంగిపుట్టు లో గణనాథుని శోభాయాత్ర ఉత్సాహంగా జరుగుతోంది.స్థానిక గిరిజన సహకార సంస్థ ( జిసిసి గోదాం) ఆవరణలో కొలువు దీరిన వినాయకుడి ని సోమవారం సాయంత్రం గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తున్నారు.ఒరియా సంబంధిత డిజె మ్యూజికల్ సాంగ్స్ తో ప్రదర్శిస్తున్న ధింసా విశేషంగా ఆకట్టుకుంటుంది.కళాకారులు ప్రత్యేక వస్త్రధారణ తో పాటకు తగ్గ అడుగు వేస్తూ అదరగొడుతున్నారు.ఇంకాసేట్లో లడ్డూ వేలానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.భక్తులు ఈ అనుపు ఉత్సవాన్ని ఆసక్తి గా తిలకిస్తున్నారు . స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్యం వద్దు

## - ఆర్డీఓ రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మీ కోసం పిజిఆర్ఎస్" కార్యక్రమంలో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా, ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, సోమవారం రోజున 18 అర్జీలు మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించడం జరిగిందన్నారు. "మీ కోసం పిజిఆర్ఎస్ , 1100 నెంబర్ ద్వారా స్వీకరించిన ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. డివిజన్ , మండల, గ్రామ స్థాయి అధికారులు, మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరు కావడం ద్వారా ప్రజల సమస్యలు సమర్థవంతంగా పరిష్కరించాలన్న సూచనలను ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నమోదు చేయడానికి "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అలాగే నమోదు చేసిన అర్జీ యొక్క యధార్థ స్థితిగతులను తెలుసుకోవచ్చని ఆర్డీవో వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్మి గణపతి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పిఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజైన సోమవారం పుణ్య దంపతులచే శివపార్వతుల కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో దీక్షాపరులైన బ్రాహ్మణోత్తములచే స్మార్తగమ శాస్త్ర సిద్ధాంతం ప్రకారం లోక రక్షణార్థం లోక కళ్యాణార్థం ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియమిత భక్తులు, గణేష్ మాలాధారణ స్వాములచే సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మి గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులబుడగు శ్రీ లక్ష్మి గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ,.... స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, పుణ్య దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



# చోడవరం వినాయకుడిని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం నియోజవర్గం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వారి సతీమణి, కుటుంబ సభ్యులతో చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరుడిని దర్శించుకొని, చోడవరం కమ్యూనిటీ టీం నెలకొల్పిన 63 అడుగుల ఎత్తు ఆది గణపతిని, పి ఎస్ పేట లో గల శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారిని దర్శించుకోన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం జడ్పిటిసి మారి శెట్టి శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ , వైసిపి మండల అధ్యక్షుడు డివిఆర్ , మండల నాయకులు పల్లా నర్సింగరావు, అనకాపల్లి జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏడువాక సత్యారావు,చోడవరం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య) గాంధి గ్రామం పంచాయతీ ప్రెసిడెంట్ గాడి అప్పారావు, మండల యుత్ ప్రెసిడెంట్ పల్లా ధనాజీ, బొడ్డు శ్రీరామ్ మూర్తి, వర్జుల ప్రకాష్ రావు, హరిహరా మెడికల్స్ మూర్తి, గూనూరు రాజు, గూనూరు రామకృష్ణ, అతికం శెట్టి శ్రీను, బైన ఈశ్వరరావు, బంగారం పాలెం వార్డు నెంబర్ నరసింహమూర్తి, చిటికెలు నాగేష్ వార్డ్ నెంబర్, చవితిన బాబురావు, పి ఎస్ పేట వార్డ్ మెంబర్ కోటి , మాజీ కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ ధన్నిన వెంకటరావు, అత్తిలి జగన్ చోడవరం మండలం ముఖ్య నాయకులు, చోడవరం పట్టణ ముఖ్య నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సింహాచలం హుండీ లెక్కింపులో ఉద్యోగుల చేతివాటం

## గుర్తించిన ఈవో ఒకరి సస్పెన్షన్, మరొకరికి విధుల నుండి తొలగింపు

**సింహాచలం,నీలగిరి వార్త ప్రతినిధి**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపులో ఉద్యోగుల చేతివాటం బహిర్గతమైంది. ఆలయ శాశ్వత ఉద్యోగి కాంద్రేగుల రమణ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పంచదార్ల సురేష్ ఇద్దరూ కలసి హుండీ నుంచి రూ. 50,500 (105 ఐదు వందల నోట్లు) ఎత్తుకుపోయినట్టు బయటపడింది. లెక్కింపు జరుగుతున్న సమయంలో నగదును హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకుంటుండగా ఈఓ సీసీ కెమెరాల ద్వారా గమనించి వారిని పట్టుకున్నారు. వెంటనే ఆలయ అధికారులు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఈఓ శాశ్వత ఉద్యోగి రమణను సస్పెండ్ చేశామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సురేష్‌ను విధుల నుంచి తప్పించామని తెలిపారు. ఆలయ నిధులను అపహరించడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



# సీఎం సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్యానికి అండ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలంలో 14 మంది లబ్ధిదారులకు రు 7.89,529 ల విలువగల చెక్కులను లబ్ధిదారులకు సోమవారం కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు



# భారత్, రష్యాలది బలమైన స్నేహం

## పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

## షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1నీలగిరి వార్త ప్రతినిధి**

ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్–రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు– పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు– చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్–రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ– కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# షాంఘై సదస్సులో అరుదైన ఘట్టం ఒకే కారులో పుతిన్‌తోమోడీ ప్రయాణం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1నీలగిరి వార్త ప్రతినిధి**

సాధారణంగా పెద్దపెద్ద సదస్సుల్లో దేశాధినేతలు వేర్వేరు కార్ల కాన్వాయ్‌ల్లో వేదికల వద్దకు చేరుకొంటారు. కానీ, తింజియన్‌లోని షాంఘై సహకార సదస్సులో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ఒకే కారులో బయల్దేరి వేదిక వద్దకు చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని ట్విటర్‌లో పంచుకొన్నారు. ఎస్–సీవో సదస్సు వేదిక వద్ద ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత.. అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో మా ద్వైపాక్షిక భేటీ– వేదిక వద్దకు చేరుకొన్నాం. ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ లోతుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఇరు దేశాధినేతల మధ్య నెలకొన్న స్నేహబంధానికి ఈ జర్నీ గుర్తుగా నిలిచింది. షాంఘై సహకార సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. దీనిలో ఆయన వాడే ఆరస్ సెనేట్ లిమోసిన్ కూడా ఉంది. దీనికి ప్రత్యేకంగా చైనా డిఎ÷–లొమేటిక్ లైసెన్స్ కేటాయించింది. అమెరికా అధ్యక్షుడు వాడే బీస్ట్‌లా దీనిలో కూడా రష్యా (షశ) అధినేత రక్షణకు చాలా ఫీచర్లను అమర్చారు. ఈ కారు చాలా ఆకర్షణీయంగా రోల్స్ రాయిస్, బెంట్లీ– మోడల్స్‌ను కలిపి తయారుచేసినట్లు అనిపిస్తుంది. అత్యంత విలాసవంతగా ఉన్న ఈ వాహనంలో 4.4లీటర్ వీ8 పెట్రోల్–హైబ్రీడ్ ఇంజిన్ వాడారు. 2018లో పుతిన్ నాలుగోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇది విధుల్లోకి వచ్చింది. ఇది దాదాపు ఏడు టన్నుల బరువు ఉంటుందని సమాచారం.

# ఘనంగా వినాయక నిమజ్జనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వినాయక చవితి పురస్కరించుకొని కొవ్వూరు మండలం దొమ్మేరు సావరం గ్రామంలో దేవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపాన్ని ఏర్పాటు చేసి విశేష పూజలు చేశారు గణపతికి నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆరవ రోజున పురస్కరించుకొని కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలోని పురవీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో బ్యాండ్ మేళాలతో గణపతి స్వామివారి ఊరేగింపు దివ్య శోభాయమానంగా జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మేరు సవరం దేవి యూత్ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు



# డాక్టర్ జమల్ భాష కు ఉద్యోగ విరమణ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

కడప జోనల్ మలేరియా అధికారిగా పదోన్నతి పై వెళ్లిన పూర్వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి జమల్ భాష కు ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం కడపలో జోనల్ పరిధి మరియు జిల్లాల వైద్య అధికారులు నిర్వహించినట్లు పాడేరు అదరపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి ఎన్ ప్రతాప్, జిల్లా డి పి ఏం ఓ డాక్టర్ ఎం కిషోర్ విలేకరులకు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సి జమ్మల బాషా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఆదివాసి రోగులకు అందించిన సేవలపై ప్రసంగించారు. డాక్టర్ జమల్ భాష పదవి విరమణ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి ఎన్ ప్రతాప్ జిల్లా డి పి ఏం ఓ డాక్టర్ ఎం కిరణ్ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిబ్బంది,జిల్లా మలేరియా అధికారి కార్యాలయం సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.



# ఘనంగా గణేష్ నిమజ్జనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఒకటవ వీధిలో వినాయక మండపాన్నిఏర్పాటు చేశారు. ఆరు రోజులు విశేష పూజలు చేశారు గణపతికి నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆరవ రోజున పురస్కరించుకొని పోచవరం గ్రామంలోని పురవీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో బ్యాండ్ మేళాలతో గణపతి స్వామివారి ఊరేగింపు దివ్య శోభాయమానంగా జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మంద గోవిందరాజు, అనపర్తి సుబ్రమణ్యం , గోరపాటి సత్యనారాయణ, మాగాపు దొరబాబు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఓఎమ్మార్ షీట్‌లో తప్పులుచేయొద్దు

## ఏ చిన్న తప్ప చేసినా చదువు వృథా

## అభ్యర్థులకు ఎపిపిఎస్సీ సెక్రటరీ సూచన

**విజయవాడ,సెప్టెంబర్1నీలగిరి వార్త ప్రతినిధి**

అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృథా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఒఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు– ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఒఎమ్ఆర్ షీట్లను పరిగణన లోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు– లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు– చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్–1, గ్రూపు–2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు.